



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 87 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా శుక్రవారం 10 ఏప్రిల్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 87 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, FRI 10 APRIL 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

# భూ రికార్డులు ఇక తారుమారు చేయలేరు

## కరెన్సీకి వాడే టెక్నాలజీ వాడుతున్నాం: సీఎం చంద్రబాబు

- సూరేపల్లిలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- 2027 మార్చి నాటికి 1.12 కోట్ల కొత్త పాస్‌పుస్తకాల పంపిణీ లక్ష్యం
- భూ రికార్డుల భద్రతకు బ్లాక్‌చైన్ టెక్నాలజీ, రికార్డ్ లాకింగ్ సిస్టమ్
- 22ఏ నిషేధిత జాబితా నుంచి 1.37 లక్షల ఎకరాల ఇనాం భూములకు విముక్తి
- ఆటో మ్యుటేషన్ తర్వాత పాస్‌బుక్‌ను నేరుగా లబ్ధిదారుని ఇంటికే పంపాలని ఆదేశం



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత ముగింపు పలికే దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని, 2027 మార్చి నాటికి రాష్ట్రవ్యాప్తంగా 1.12 కోట్ల పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేయడమే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా వేమూరు నియోజకవ ర్గంలోని సూరేపల్లిలో గురువారం జరిగిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కొత్త పాస్‌పుస్తకాలను అందజేసి, వారి సమక్షంలోనే భూ వివరాలను అధికారులతో చదివి వినిపించారు. అవినీతికి ఆస్కారం లేకుండా, ఆటో మ్యుటేషన్ తర్వాత పాస్‌బుక్‌ను నేరుగా యజమాని ఇంటికే పంపాలని అధికారులను ఆదేశించారు.

### భూ రికార్డులకు పటిష్ఠ భద్రత

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మా ట్లాడుతూ.. భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది ప్రజల భద్రత, జీవనాధారమని అన్నారు. భూ వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు 'రీ సర్వే 2.0' చేపట్టామని, 2027 మార్చి నాటికి రాష్ట్రంలోని 16,816 గ్రామాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు. కొత్త పాస్‌పుస్తకాలకు కరెన్సీకి వాడే టెక్నాలజీనే వినియోగిస్తున్నామని, దీనివల్ల భవిష్యత్తులో ఎవరూ రికార్డులను తారుమారు చేయలేరని భరోసా ఇచ్చారు. "రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా బ్లాక్‌చైన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. భూ యజమానులు తమ ఆధార్, ఈ-కేవైసీ ద్వారా భూ రికార్డులను లాక్ చేసుకునేందుకు 'రికార్డుల లాకర్ సిస్టమ్'ను అందుబాటులోకి తెచ్చాం. ఇది ప్రజల ఆస్తులకు రక్షణ కవచంగా ఉంటుంది. ప్రజల భూములకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతోనే వివాదాస్పద ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

### 22ఏ జాబితా ప్రక్షాళన, కీలక నిర్ణయాలు

భూ యజమానులకు మేలు చేసే పలు కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 1.37 లక్షల ఎకరాల విలేజ్ సర్వీస్ ఇనాం భూములను 22ఏ నిషేధిత జాబితా

మిగతా 2లో



## పవన్ ఖేరా అరెస్ట్‌పై ఉత్కంఠ...

# తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు

- అసోం సీఎం భార్యపై ఆరోపణల కేసులో పవన్ ఖేరాకు అరెస్ట్ ముప్పు
- అరెస్ట్ నుంచి తాత్కాలిక రక్షణ కోరుతూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్
- ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం, తీర్పు రిజర్వ్
- నేడు వెలువడనున్న తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ
- ఇది రాజకీయ కక్ష సాధింపేనని ఖేరా తరఫు న్యాయవాది వాదన

మిగతా 2లో



# చంద్రబాబు విజన్, లోకేశ్ కృషి ఫలితం

## 'సిటీ ఆఫ్ డెస్టినీ' నుంచి గ్లోబల్ ఏఐ సిటీగా విశాఖ

- విశాఖలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటు
- రూ.1.35 లక్షల కోట్లతో రానున్న మెగా ప్రాజెక్టు
- ఈ నెల 28న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- గ్లోబల్ ఏఐ సిటీగా మారనున్న విశాఖపట్నం
- చంద్రబాబు విజన్, లోకేశ్ కృషితోనే ఇది సాధ్యమైందన్న పల్లా

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానంలో మరో చారిత్రాత్మక అధ్యాయం మొదలుకాబోతోంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్, విశాఖపట్నంలో భారీ డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హబ్ ఏర్పాటుకు సిద్ధమైంది. సుమారు 15 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.35 లక్షల కోట్లు) పెట్టుబడితో రానున్న ఈ మెగా ప్రాజెక్టుకు ఈ నెల 28న ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ ప్రాజెక్టుతో ఇప్పటివరకు 'సిటీ ఆఫ్ డెస్టినీ'గా ఉన్న విశాఖ, ఇకపై 'గ్లోబల్ ఏఐ సిటీ'గా ప్రపంచ పటంలో నిలవనుందని

మిగతా 2లో



## సెల్ఫీ మోజులో విషాదం...

# జలపాతంలో పడి ముగ్గురు విద్యార్థినుల మృతి

- అల్లూరి జిల్లా అనంతగిరిలో విషాద ఘటన
- సెల్ఫీ తీసుకుంటూ జలపాతంలో పడి ముగ్గురు బాలికల మృతి
- మరో విద్యార్థిని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం
- మృతులు హుకుంపేట మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థినులు
- ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పెన్ పవర్ డెస్క్:అల్లూరి సీతారామరాజు జిల్లాలో విషాద ఘటన చోటుచేసు కుం ది. సెల్ఫీ తీసుకునే ప్రయత్నంలో అదుపుతప్పి జలపాతంలో పడి ముగ్గురు విద్యార్థినులు ప్రాణాలు

మిగతా 2లో

## కేరళ, అసోం, పుదుచ్చేరిలో ముగిసిన పోలింగ్...

# ఫలితాలపై సర్వత్రా ఆసక్తి



- ప్రశాంతంగా ముగిసిన కేరళ, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- పుదుచ్చేరిలో రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్ శాతం
- కేరళలో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న మూడు ప్రధాన కూటములు
- వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ భారీగా పోలింగ్
- మే 4న ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసిన ఎన్నికల సంఘం

మిగతా 2లో

## చేయాల్సింది పాదయాత్ర కాదు...

# ఆత్మవిమర్శన యాత్ర: జగన్ పై షర్మిల ఫైర్



- వైఎస్సార్ పాదయాత్రకు నేటితో 23 ఏళ్లు
- జగన్‌పై షర్మిల తీవ్ర విమర్శలు
- బీజేపీ కేసులకు భయపడి వైఎస్సార్ లౌకికవాదానికి జగన్ తూట్లు పొడిచారని ఆరోపణ
- దళితులు, మైనారిటీలపై దాడులు జరుగుతున్నా జగన్ మౌనంగా ఉన్నారని ఫైర్
- పాదయాత్ర కాదు, ముందు ఆత్మవిమర్శ యాత్ర చేయాలని జగన్‌కు హితవు

మిగతా 2లో



## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు...

# హెజ్బొల్లా చీఫ్ మేనల్లుడి హతం

- హెజ్బొల్లా నేత నయీమ్ ఖాసిం కార్యదర్శి అలీ యూసఫ్ హర్షీ హతం
- బీరుట్‌లో దాడి చేసి హతమార్చిన ఇజ్రాయెల్ సైన్యం
- అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం మరుసటి రోజే ఈ ఘటన
- లెబనాన్‌లో 100కు పైగా హెజ్బొల్లా స్థావరాలపై దాడులు

మిగతా 2లో

# శత్రువులు మాపై విజయం సాధించలేరు

## ఇరాన్ అణు ఇంధన సంస్థ అధిపతి

- కాల్పుల విరమణ ప్రతిపాదనలో యురేనియం శుద్ధి అంశాన్ని వ్యతిరేకిస్తోన్న అమెరికా
- అణు ఇంధనాన్ని పరిరక్షించుకోవడం తమ హక్కు అన్న మొహమ్మద్ ఎస్లామీ
- ఇరాన్ హక్కుల పరిరక్షణ అత్యవసరమని వ్యాఖ్య

మిగతా 2లో






# మావిగన్ కామెడీ అయిపోయింది...

- గత ప్రభుత్వం మాటలకే ప్రాధాన్యత ఇచ్చిందన్న అనిత
- నాయకులు కోర్టుల నుంచి చివాట్లు తిన్నారని ఎద్దేవా
- కూటమి ప్రభుత్వం విజ్ఞతతో నిర్ణయాలు తీసుకుంటోందని వ్యాఖ్య

మిగతా 2లో

# జీవన్ రెడ్డి ఇంటి వద్ద తోపులాట..

## జర్నలిస్టులకు గాయాలు



- జగిత్యాలలోని జీవన్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్, గంగుల, కొప్పుల
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు
- అదుపుతప్పి జర్నలిస్టులపై పడిపోయిన వైనం
- ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఖరీదైన మెరాలు ధ్వంసం
- కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేసిన మీడియా ప్రతినిధులు

మిగతా 2లో

# భూ రికార్డులు ఇక తారుమారు చేయలేరు

- మొదటి పేజీ తరువాయి

నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. 2016కు ముందు ప్రభుత్వ హౌసింగ్ స్కీమ్‌లో పట్టా పొందిన సుమారు 75 లక్షల పేద కుటుంబాలకు రిజిస్ట్రేషన్ సౌలభ్యం కల్పిస్తున్నామని, దీనివల్ల వారు తమ ఆస్తులను అమ్ముకునేందుకు, గిఫ్ట్‌గా ఇచ్చేందుకు వీలవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం 14 లక్షల ఎకరాల పట్టా భూములను అక్రమంగా 22ఏలో చేర్చిందని, ఆ జాబితాను పూర్తిగా సంస్కరిస్తున్నామని అన్నారు. సమస్యల సత్వర పరిష్కారానికి 22ఏపై కలెక్టర్ అధికారాలను జేసీ, ఆర్డీవోలకు బదలాయిస్తున్నట్లు ప్రకటించారు. వెబ్‌ల్యాండ్ తప్పులను సుమోటోగా సరిదిద్దే అధికారాన్ని ఆర్డీవోలు, తహసీల్దార్లకు ఇస్తామని చెప్పారు.

**ఆటో-మ్యూటేషన్‌తో ఇంటికే పాస్‌బుక్**

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సంస్కరణలు తెస్తున్నామని సీఎం తెలిపారు. "జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 9 లక్షల భూ లావాదేవీలకు ఆటో-మ్యూటేషన్ పూర్తి చేశాం. అమ్మకాలు, బహుమతులు, విభజన పత్రాల్లో 100 శాతం ఆటో-మ్యూటేషన్ తీసుకొచ్చాం. ఇకపై పాస్‌బుక్ కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ఆస్తి రిజిస్ట్రేషన్ కాగానే, ప్రింట్ చేసిన పాస్‌బుక్‌ను నేరుగా యజమాని ఇంటికి పంపాలి" అని అధికారులను ఆదేశించారు.

వారసత్వ ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా సులభతరం చేశామని, స్లాట్ బుకింగ్ విధానంతో గంటల తరబడి నిరీక్షించే అవసరం లేకుండా చేశామని పేర్కొన్నారు.

**కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తి ప్రజలకు ఆదర్శం కాదు**

గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "గత ప్రభుత్వంలో ప్రజల భూములపై కన్నేసి కబ్జాలు చేశారు. రికార్డులు తారుమారు చేసి ప్రతీ గ్రామంలో భూ వివాదాలు సృష్టించారు. అధికారం ఉందని పట్టాదారు పాస్‌పుస్తకాలపై, సరిహద్దు రాళ్లపై కూడా తమ బొమ్మలు వేసుకుని వందల కోట్ల ప్రజాధనాన్ని

దుర్వినియోగం చేశారు. వారు అధికారం నుంచి దిగిపోయినా వారి పాపాలు, అక్రమాలు ఇంకా వెంటాడుతున్నాయి. అంతలా రెవెన్యూ వ్యవస్థను నాశనం చేశారు. కన్నతల్లిని కోర్టుకీడ్చిన వ్యక్తి ప్రజలకు ఆదర్శం కాదు" అని పరోక్షంగా జగన్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. కుటుంబ సభ్యుల మధ్య ఆస్తి వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, కక్షలకు దూరంగా గౌరవంగా బతకాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, గొట్టిపాటి రవికుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# భారత్‌లో హోమియోపతి వైద్యానికి ఆదరణ

ప్రజారోగ్య పరిరక్షణలో హోమియోపతి వైద్య విధానాలను వ్యాప్తి చేయడానికి, హోమియో వైద్య అభివృద్ధికి, సవాళ్లను అధిగమించడానికి, సాధారణం ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌న "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" నిర్వహించకపోవడం ఆనవాయితీగా మారింది. హోమియో వైద్య వ్యవస్థాపకుడు, పితామహుడు అయిన డా క్రిస్టియన్ శామ్యూల్ హానిమాన్ జన్మదినం 10 ఏప్రిల్ 1755 సందర్భంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. ప్రకృతి ప్రసాదించే మొక్కలు, ఖనిజాలు, జంతువుల నుంచి సేకరించిన ఔషధాలతో వ్యాధులకు హోమియో చికిత్సలు చేస్తారు. హోమియోపతి వైద్య విధానానికి ప్రధాన సూత్రంగా "లైక్ లౌస్ లైక్" అనే భావాన్ని తీసుకుంటారు. హోమియోపతి అనగా హోమియో (ఒకే రకమైన), పతోస్ (వ్యాధి) అనే గ్రీక్ భాష అర్థాలు ఉన్నాయి. హోమియోపతి వైద్య విధానం భారతంలో 1973లో ప్రభుత్వ గుర్తింపుతో బహుళ ప్రచారం పొందడం, 2014 తర్వాత అల్లోపతి వైద్యంతో పాటు "ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ యోగా, నాచురోపతి, హోమియోపతి)" అంత్రికడత్వ శాఖను ప్రారంభించి హోమియో వైద్య విధానానికి పట్టం కట్టడం జరిగింది. శరీర వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తూ వ్యాధి మూలాలను కనుగొని ఔషధ చికిత్సను చేయడం, ఎలాంటి ఔషధ దుష్ప్రభావాలు లేకుండా ఉండడం హోమియో ప్రత్యేకతగా తీసుకోవాలి. మన దేశంలో అనేక అనేక హోమియో వైద్య కళాశాలలు, హోమియో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతున్నది. హోమియోపతి వైద్యం ద్వారా చర్మ, జీర్ణకోశ, ఎలర్జీ, మైగ్రెయిన్, మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, నీరసం, రుతుస్రావం ముందు అనారోగ్యం, దీర్ఘకాలిక అలసట, అస్తమా, వినికిడి రోగాలు, బిపీ, జలుబు లాంటి వ్యాధులకు సమర్ధవంతంగా చికిత్సలు చేస్తారు. దేశవ్యాప్తంగా 100 మిలియన్ల ప్రజలు హోమియో చికిత్సలు పొందుతుండగా, 2 లక్షల హోమియో డాక్టర్లు సేవలు అందిస్తూ, ప్రతి ఏట 12,000 మంది వైద్యులు హోమియో రంగంలోకి అడుగిడుతున్నారు. ప్రపంచ హోమియో దినం రోజుల హోమియో వైద్య శిబిరాలు, సెమినార్లు, సింపోజియాలు, కార్యశాలలు, హోమియో వైద్యులను సన్మానంచడం లాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2026 ఇతివృత్తంగా "హోమియోపతితో సామరస్యం - హద్దులు దాటి వైద్యం చేయడం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. సహజమైన, సరళమైన, సురక్షితమైన, ప్రభావితమైన హోమియోపతితో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా రోగం మూలలను కనుగొని స్వస్థత చేకూర్చుతున్న ప్రపంచ హోమియోపతి వైద్యులకు, హోమియో వైద్యం పొందుతున్న రోగులకు ప్రపంచ హోమియోపతి దినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం.

## జీవన్ రెడ్డి ఇంటి వద్ద తోపులాట.. జర్నలిస్టులకు గాయాలు

జగిత్యాలలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా ఉద్రిక్తతకు దారితీశాయి. మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసం వద్ద జరిగిన తోపులాటలో మీడియా ప్రతినిధులు గాయపడటం, వారి పరికరాలు ధ్వంసం కావడం తీవ్ర కలకలం రేపింది.

వివరాల్లోకి వెళితే... కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్ తదితరులతో కలిసి జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు ఒక్కసారిగా లోపలికి దూసుకురావడంతో అక్కడ తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. అదుపుతప్పిన కార్యకర్తలు అక్కడ విధుల్లో ఉన్న మీడియా ప్రతినిధులపై పడిపోవడంతో పలువురు జర్నలిస్టులకు గాయాలయ్యాయి. తోపులాటలో ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన ఖరీదైన వీడియో కెమెరాలు కిందపడి ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన మీడియా ప్రతినిధులు, ఆ కార్యక్రమాన్ని బాయ్ కాట్ చేసి నిరసన తెలిపారు.

## మావిగన్ కామెడీ అయిపోయింది...

ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వైసీపీపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. ఏలూరులో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అంశంపై అనిత వ్యంగ్యంగా స్పందించారు. "మావిగన్ పేరు పెద్ద కామెడీ అయిపోయింది. ఆ పేరు ఎత్తితేనే ప్రజలు నవ్వుకుంటున్నారు" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అభివృద్ధి కంటే మాటలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని, కనీసం ఒక ఫైర్ ఇంజిన్ కూడా కొనుగోలు చేయలేనంతగా ప్రజా భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆమె ఆరోపించారు.

గతంలో అవగాహన లేని నాయకులు ఇష్టానుసారం వ్యవహరించి కోర్టుల నుంచి చివాట్లు తిన్నారని, కానీ కూటమి ప్రభుత్వం మోదీ, చంద్రబాబు, పవన్ మార్గదర్శకత్వంలో విజ్ఞతతో నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను అత్యాధునికీకరించి, మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే కొత్త మహిళా పోలీస్ స్టేషన్లను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఏలూరులో ఈ కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## కేరళ, అసోం, పుదుచ్చేరిలో ముగిసిన పోలింగ్...
# ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

కేరళ, అసోం రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మూడు ప్రాంతాల్లోనూ ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ అధికారికంగా ముగిసినప్పటికీ, పలు కేంద్రాల్లో ఓటర్లు క్యూలలో వేచి ఉండటంతో వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. దీంతో తుది పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ ఎన్నికల ఓట్ల లెక్కింపును మే 4వ తేదీన చేపట్టనున్నారు.

**కేరళలో గెలుపుపై ఎవరి ధీమా వారిదే**

ప్రజాస్వామ్య పండుగగా అభివర్ణించే ఎన్నికల పర్వానికి కేరళలో గురువారం సాయంత్రం 6 గంటలకు అధికారికంగా తెరపడింది. రాష్ట్రంలోని 140 అసెంబ్లీ స్థానాలకు జరిగిన పోలింగ్‌లో సాయంత్రం 5 గంటల సమయానికి 75.01 శాతం ఓటింగ్ నమోదైంది. కోజికోడ్ జిల్లాలో అత్యధికంగా 77.63 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో 75.75 శాతం పోలింగ్ నమోదవగా, ఈసారి కూడా తుది సంఖ్య 80 శాతం మార్కును దాటుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. అదే జరిగితే, 1987 తర్వాత 80 శాతం ఓటింగ్ దాటడం ఇదే తొలిసారి అవుతుంది. పోలింగ్ ముగియడంతో, ఇప్పుడు అందరి దృష్టి మే 4న జరగబోయే ఓట్ల లెక్కింపుపైనే ఉంది. రాబోయే ఐదేళ్లపాటు రాష్ట్ర సచివాలయాన్ని ఎవరు శాసిస్తారనే దానిపై ఉత్కంఠ నెలకొంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్), తమ ప్రస్తుత 99 సీట్ల కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేసింది. మరోవైపు, కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ, వీడీ సతీశన్ వంటి నేతల సారథ్యంలోని ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్), 100 సీట్ల మార్కును దాటి అధికారంలోకి వస్తామని ధీమాగా చెబుతోంది. ఈ రెండు కూటములకు భిన్నంగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని అంచనా వేశారు. 2016లో ఒక్క సీటు గెలిచి, 2021లో దాన్ని కోల్పోయిన బీజేపీ అంచనాలు రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతున్నాయి.

**పుదుచ్చేరిలో రికార్డు బ్రేకింగ్ పోలింగ్**

మరోవైపు, 30 అసెంబ్లీ స్థానాలున్న పుదుచ్చేరిలో రికార్డు స్థాయి ఓటింగ్ నమోదైంది. సాయంత్రం 5 గంటలకే 86.92 శాతం పోలింగ్ నమోదవడం విశేషం. ఇది 2006లో నమోదైన 86 శాతం రికార్డును అధిగమించింది. తుది పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది. మొత్తం 9.5 లక్షల మంది ఓటర్లు ఉండగా, వీరిలో మహిళా ఓటర్లే అధికం.

అధికార ఎన్డీఏ కూటమి (ఏఐఎన్ఆర్సీ నేతృత్వంలో), ప్రతిపక్ష ఇండియా కూటమి (కాంగ్రెస్, డీఎంకే, వీసీకే) మధ్య ప్రధాన పోటీ నెలకొంది. వీరితో పాటు నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవ?కె), సీమాన్ నేతృత్వంలోని నామ్ తమిళ్ కట్చి (ఎన్టీకే) కూడా బరిలో నిలవడంతో పోటీ ఆసక్తికరంగా మారింది.

**అసోం, ఇతర ఉప ఎన్నికల్లోనూ భారీగా ఓటింగ్**

అసోంలోని 126 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 84.42% పోలింగ్ నమోదైంది. సౌత్ సల్మారా మంకాచార్ జిల్లాలో అత్యధికంగా 94.08% ఓటింగ్ నమోదైంది. ఇక వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఉప ఎన్నికల్లోనూ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. కర్ణాటకలోని బాగల్‌కోట్‌లో 65.68%, దావణగెరె సౌత్‌లో 63.04%, నాగాలాండ్‌లోని కోరిడాంగ్ స్థానంలో 80.62%, త్రిపురలోని ధర్మనగర్‌లో 79.84% పోలింగ్ నమోదైంది. ప్రస్తుతం మూడు రాష్ట్రాల్లోని అభ్యర్థుల భవితవ్యం ఈవీఎంలలో నిక్షిప్తమైంది. మే 4వ తేదీ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుండగా, మధ్యాహ్నానికి ఫలితాలపై స్పష్టత రానుంది. అప్పటి వరకు ఉత్కంఠ కొనసాగనుంది.

# చంద్రబాబు విజన్, లోకేశ్ కృషి ఫలితం

- మొదటి పేజీ తరువాయి

ఆయన అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాపులుప్పాడ సమీపంలో 601 ఎకరాల విస్తీర్ణంలో ఈ గూగుల్ ప్రాజెక్టు రూపుదిద్దుకోనుందని తెలిపారు. 2028 జూలై నాటికి ఇది పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తుందని, దేశంలోనే తొలి 1 గిగావాట్ సామర్థ్యం గల ఏఐ హబ్‌గా విశాఖ అవతరించనుందని వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు రావడమే కాకుండా, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పల్లా ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, సాంకేతికతపై ఆయనకున్న పట్టు వల్లే గూగుల్ వంటి ప్రపంచస్థాయి సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని కొనియాడారు. ఈ భారీ పెట్టుబడి రాష్ట్రానికి రావడంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషి, పట్టుదల కీలక పాత్ర పోషించాయని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆయన నిరంతర ప్రయత్నాల వల్లే ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిందని అన్నారు. ఈ డేటా సెంటర్‌తో ఉత్తరాంధ్ర ప్రాంతం మొత్తం ఒక టెక్నాలజీ హబ్‌గా మారుతుందని, రహదారులు, విద్యుత్, నీటి సరఫరా వంటి మౌలిక వసతులు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ లభించి, ప్రపంచస్థాయి టెక్నాలజీపై పనిచేసే అనుభవం దక్కుతుందని, తద్వారా అంతర్జాతీయంగా అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారదర్శక విధానాలు, పెట్టుబడులకు కల్పిస్తున్న అనుకూల వాతావరణం వల్లే గ్లోబల్ ఇన్వెస్టర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి ఎన్నో ప్రతికూల శక్తులు ప్రయత్నించాయని, అయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో వాటన్నింటినీ అధిగమించి అభివృద్ధి దిశగా సాగుతున్నామని పల్లా అన్నారు.

ఇది కేవలం ఒక డేటా సెంటర్ కాదని, ఉత్తరాంధ్ర యువత భవిష్యత్తుకు, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మార్గం చూపే ఒక మహత్తర అవకాశమని ఆయన అభివర్ణించారు. "విజన్ ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనలో గూగుల్ పెట్టుబడులు ఒక కీలక మైలురాయిగా నిలిచిపోతాయని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## శత్రువులు మాపై విజయం సాధించలేరు

తమపై ఆంక్షలు విధించిన శత్రువులు విజయం సాధించలేరని ఇరాన్ అణు ఇంధన సంస్థ అధిపతి మొహమ్మద్ ఎస్లామీ అన్నారు. కాల్పుల విరమణ ప్రతిపాదనల్లో యురేనియం శుద్ధి అంశాన్ని అమెరికా వ్యతిరేకిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, అణు ఇంధనాన్ని పరిరక్షించుకోవడం తమ హక్కు అని స్పష్టం చేశారు. ఇరాన్ హక్కుల పరిరక్షణ అత్యవసరమని వ్యాఖ్యానించారు. అమెరికాతో జరిపే ఎటువంటి కాల్పుల విరమణ చర్చల్లోనూ తమ హక్కుల పరిరక్షణే అత్యవసర అంశంగా ఉండాలని చెప్పారు. తమపై ఆంక్షలు విధిస్తే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. రెండు రోజుల క్రితం అమెరికా, ఇరాన్ దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించిన విషయం తెలిసిందే. అయితే లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడితో ఉద్రిక్త పరిస్థితులు తిరిగి తలెత్తాయి.

## లెబనాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు... హెజ్బొల్లా చీఫ్ మేనల్లుడి హతం

లెబనాన్‌లోని హెజ్బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ (ఐడీఎఫ్) దాడులను తీవ్రతరం చేసింది. హెజ్బొల్లా చీఫ్ నయీమ్ ఖాసిం మేనలుడు అలీ యూసఫ్ హర్షీని బీరుట్‌లో హతమార్చినట్లు ఐడీఎఫ్ నేడు ప్రకటించింది. హర్షీ... నయీమ్ ఖాసింకు వ్యక్తిగత కార్యదర్శి కూడా. అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజే ఈ దాడి జరగడం ఉద్రిక్తతలకు దారితీసింది.

ఈ మేరకు 'ఎక్స్'లో ఐడీఎఫ్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఖాసిం కార్యాలయ నిర్వహణలో, భద్రత కల్పించడంలో హర్షీ కీలక పాత్ర పోషించాడని, అతడు అత్యంత సన్నిహితుడు, వ్యక్తిగత సలహాదారు అని తెలిపింది. ఈ దాడితో పాటు, లిటాని నదికి దక్షిణంగా ఆయుధాలను తరలించడానికి హెజ్బొల్లా ఉపయోగించే రెండు కీలక క్రాసింగ్‌లతో పాటు, దక్షిణ లెబనాన్‌లో 10 ఆయుధ నిల్వ కేంద్రాలు, లాంచర్లు, కమాండ్ సెంటర్లను కూడా ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఉత్తర ఇజ్రాయెల్ భద్రత విషయంలో రాజీపడబోమని, హెజ్బొల్లాపై దాడులను మరింత కఠినంగా కొనసాగిస్తామని ఐడీఎఫ్ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ఈయల్ జమీర్ స్పష్టం చేశారు. ప్రతి కార్యాచరణ అవకాశాన్ని ఉపయోగించుకుంటామని ఆయన హెచ్చరించారు. కాగా, లెబనాన్ పై దాడుల వీడియోను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "మా సందేశం సుస్పష్టం... ఎవరైతే ఇజ్రాయెల్ పౌరులపై దాడులకు పాల్పడతారో వారిని నాశనం చేస్తాం" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## సెల్ఫీ మోజులో విషాదం... జలపాతంలో పడి ముగ్గురు విద్యార్థినుల మృతి

- మొదటి పేజీ తరువాయి

కోల్పోయారు. ఈ హృదయ విదారక ఘటన అనంతగిరి మండలం మూలగుమ్మి సమీపంలోని జలపాతం వద్ద జరిగింది. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే, హుకుంపేట మండలం జుంబివలస గ్రామానికి చెందిన త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16) ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. మరో స్నేహితురాలు అంజలితో కలిసి నలుగురూ అనంతగిరిలోని జలపాతాన్ని చూసేందుకు వెళ్లారు. అక్కడ జలపాతం అంచున నిలబడి సెల్ఫీ దిగుతుండగా, ప్రమాదవశాత్తు కాలు జారి నీటిలో పడిపోయారు. ఈ ప్రమాదంలో త్రిష, రత్నకుమారి, పవిత్ర అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన అంజలిని స్థానికులు గమనించి లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒక్కసారిగా ముగ్గురు బాలికలు మృతి చెందడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## చేయాల్సింది పాదయాత్ర కాదు... ఆత్మవిమర్శన యాత్ర: జగన్ పై షర్మిల ఫైర్

ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, తన సోదరుడు జగన్ పై తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చారిత్రాత్మక పాదయాత్ర చేపట్టి నేటికి 23 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, జగన్ విధానాలను, వైఎస్సార్ ఆశయాలను పోలుస్తూ షర్మిల సూటి ప్రశ్నలతో విరుచుకుపడ్డారు. తండ్రి పేరును పార్టీలో పెట్టుకుని, ఆయన ఆశయాలకు పూర్తిగా వ్యతిరేకంగా జగన్ పనిచేస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. "ఇవాళ ఏప్రిల్ 9! సరిగ్గా 23 సంవత్సరాల క్రితం మన తండ్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి గారు, అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర అనే మహాయజ్ఞం మొదలుపెట్టారు. పేదల బాగు కోసం, బడుగుల మంచి కోసం, సకల జనుల సంక్షేమ మహాయాగానికి నాడు ఆయన శ్రీకారం చుట్టారు. ఆయన ఈ పాదయాత్ర ఒక కాంగ్రెస్ సైనికునిగా, నాయకునిగా, పీసీసీ అధ్యక్షునిగా ప్రారంభించారు. ఆ తర్వాత అయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి ముఖ్యమంత్రిగా చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. మరి అటువంటి తండ్రికి కుమారునిగా, పార్టీ పేరులో ఆయన పేరును పొందుపర్చి మీరు నేడు చేస్తున్నది ఏమిటి? ఆజన్మాంతం పేదలు, దళితులు, మైనారిటీలు, మహిళలు, రైతులు, ఎస్టీలు, వీరి కోసం తపించి, తన పాలనలో వీరికోసం ఎన్నో పథకాలను రచించిన ఆయన ఎక్కడ, నేడు ఫాసిస్టు శక్తులకు తలవంచి వాళ్ళ క్యాపిటలిస్టు పోకడలకు దాసోహం అయిన మీరెక్కడ? లౌకికవాదాన్ని తన ఊపిరిలో నింపుకుని, అన్ని వర్గాలవారిని సమానంగా ఆదరించి, ప్రజల ఐక్యత కోసం పాటుపడింది వైఎస్సార్, మరి అయన తనయునిగా మీరు నేడు చేస్తున్నది ఏమిటి? మతోన్మాద బీజేపీ దగ్గర కేసులకు, రాజకీయ భవిత కోసం భయపడి మోకరిల్లడం. ఇది ఎంత వరకు ధర్మం? బీజేపీ ప్రతి చర్యలో దళిత, మైనారిటీ వ్యతిరేక పోకడలు ఉన్నాయ్. వక్ఫ్ చట్టం అయితేనేమి, దళిత క్రిస్టియన్ రిజర్వేషన్లు ఐతేనేమి, ఎఫ్ సీఆర్ఏ చట్టం అయితేనేమి, బుల్ డోజర్ రాజకేయాలితేనేమి. వీటన్నిటికి గల్లీలో మౌనం వహించి, ఢిల్లీలో బేషరతు మద్దత్తు ప్రకటించిన మీరా ఆయనకు నివాళి అర్పించేది ఇవాళ? ఆయనబతికుంటే ఇవి హర్షించేవారా? ఇది ఆయన ఆదర్శాలకు, అభిమతాలు పూర్తి వ్యతిరేకం కదా?

ఇక మీ ఐదేళ్ల పాలనలో సభ్యసమాజం సిగ్గుపడేలా దళితుల మీద, మహిళల మీద జరిగిన దాడులు, చివరికి మైనార్టీల మీద కూడా జరిగిన అక్రమాలు, ఇవన్నీ రాజశేఖర రెడ్డిగారి ఆత్మ క్షోభించే పనులు కాదంటారా? అణువణువునా రాజశేఖర రెడ్డిగారి పాలనకు, ఆలోచనలకూ భిన్న ధ్రువంగా ఉంటూ మీరు ఇవాళ అయన పాదయాత్రను తల్చుకుని నివాళులు అర్పించడం హాస్యాస్పదంగా ఉంది. మొన్న ప్రకటించినట్టు మీరు చేయాల్సింది పాదయాత్ర కాదు, ఆత్మవిమర్శన యాత్ర" అంటూ షర్మిల పేర్కొన్నారు.

## పవన్ ఖేరా అరెస్ట్‌పై ఉత్కంఠ... తీర్పు రిజర్వ్ చేసిన తెలంగాణ హైకోర్టు

కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరాకు అరెస్ట్ నుంచి తాత్కాలిక ఊరట లభిస్తుందా లేదా అనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ భార్య రినికి భూయాన్ శర్మపై పరువు నష్టం కలిగించే ఆరోపణలు చేశారన్న కేసులో, తనను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని కోరుతూ పవన్ ఖేరా దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు గురువారం తన తీర్పును రిజర్వ్ చేసింది. జస్టిస్ కె. సుజన శుక్రవారం ఈ తీర్పును వెలువరించే అవకాశం ఉంది.

అసోం పోలీసులు నమోదు చేసిన కేసు నేపథ్యంలో, అక్కడి కోర్టులను ఆశ్రయించేందుకు వీలుగా తనకు ట్రాన్సిట్ యాంటిసిపేటరీ బెయిల్ మంజూరు చేయాలని ఖేరా తన పిటిషన్‌లో కోరారు. ఖేరా తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, అసోం పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపించారు. అయితే, అసోం అడ్వకేట్ జనరల్ దేవాజిత్ సైకియా ఈ వాదనలను వ్యతిరేకించారు. ఢిల్లీ నివాసి అయిన ఖేరా, హైదరాబాద్‌లో ముందస్తు బెయిల్ పిటిషన్ ఎందుకు దాఖలు చేశారో సరైన కారణాలు చూపలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. రినికి భూయాన్ శర్మకు పలు విదేశీ పాస్‌పోర్టులు, విదేశాల్లో ప్రకటించని ఆస్తులు ఉన్నాయని పవన్ ఖేరా ఇటీవల ఓ ప్రెస్‌మీట్‌లో సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై అసోం పోలీసులు ఆయనపై పరువునష్టం, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర వంటి భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని 14 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలోని ఖేరా నివాసానికి వెళ్లగా ఆయన అందుబాటులో లేరు. మరోవైపు, హైదరాబాద్‌లోని ఆయన భార్య నీలిమ ఇంటి వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో, అజ్ఞాతం నుంచి పవన్ ఖేరా ఒక వీడియో ప్రకటన విడుదల చేశారు. ఆయనపై, ఆయన భార్యపై వచ్చిన ఆరోపణలకు సీఎం సమాధానం చెప్పాలే తప్ప, పోలీసులను అడ్డుపెట్టుకోవడం సరికాదని అన్నారు. ఇలాంటి బెదిరింపులకు భయపడనని, రాహుల్ గాంధీ సైనికుడిగా ప్రశ్నలు అడుగుతూనే ఉంటానని స్పష్టం చేశారు.

# రోగులకు అందించే సేవల్లో రాజీ ప్రసక్తే లేదు.. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఆకస్మిక తనిఖీ...




విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 09, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది కృషిచేయాలని, ఆరోగ్య ఆంధ్ర నిర్మాణానికి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ లక్ష్మీశ నగరంలోని అయోధ్యనగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ)ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యత, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలు, అవుట్‌పేషెంట్ (ఓపీ) రిజిస్టర్, ఔషధ నిల్వలు, ల్యాబ్ పరీక్షలు, టీకాల కార్యక్రమం తదితర విషయాలను పరిశీలించారు. రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉండాల్సిన అన్ని అవసరమైన మందులు సమృద్ధిగా ఉండాలని, అలాగే డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలు, చిన్నారులకు ప్రత్యేక శ్రద్ధతో సేవలు అందించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు.

వేసవి కాలం నేపథ్యంలో జ్వరాలు, నీటి ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణపై ముందస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రజలకు సౌకర్యవంతమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్ ద్వారా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ప్రజలు తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# డ్రోన్ మిస్ట్‌తో కాలుష్యం కట్టడి! జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 09. విజయవాడ నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు వినూత్న చర్యగా డ్రోన్ల ద్వారా నీటి తుంపర్లు (మిస్ట్) వెదజల్లే కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ డా. జి.లక్ష్మీశ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం ఉదయం మహాత్మా గాంధీ రోడ్, అంబేద్కర్ స్మృతి వనం వద్ద ఈ కార్యక్రమాన్ని వీఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నగరంలో పెరుగుతున్న వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు వీఎంసీ ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మిస్ట్ వాహనాల ద్వారా ప్రతిరోజూ నీటి తుంపర్లు వెదజల్లుతున్నామని, ఇప్పుడు డ్రోన్ల వినియోగంతో ముఖ్య కూడళ్లు, అధిక రద్దీ గల ప్రాంతాల్లో మరింత సమర్థవంతంగా మిస్ట్‌ను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. డ్రోన్ల ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ ప్రాంతాన్ని కవర్ చేయగలమని, దీంతో వాయు కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడమే కాకుండా ప్రజల ఆరోగ్య రక్షణకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. కె.అర్జునరావు, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డా. అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమ జీవులకు అండగా ఏఐటియుసి 106 సంవత్సరాల గా పోరాటాలు కొనసాగిస్తోంది.

## కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి

## కార్మిక చట్టాలపై కేంద్ర నిర్ణయం దుర్మార్గపు చర్య






పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 9: కార్మికుల హక్కులు కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలి కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటం నినాదాలతో మార్మోగిన బాపట్ల పట్టణం విప్లవ గీతాలు తో ఆకట్టుకున్న సభ ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటసుబ్బయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు కార్మిక వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ రాజీలేని పోరాటాలు కొనసాగిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకట సుబ్బయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు లు పిలుపునిచ్చారు. ప్రజా నాట్య ముందలి నాయకులు ఆరేటి రామారావు బృందం ఆలపించిన విప్లవ గీతాలు తో సభ ప్రారంభమైంది. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన గేయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గేయాల రూపంలో కార్మికుల సమస్యలను ప్రతిలింబిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. బాపట్ల పట్టణంలోని ఎర్ర టవళ్ల ముఠా యూనియన్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ గడియార స్తంభం పాత బస్టాండ్ మీదగా అంబేద్కర్ భవన్ వరకు ఏ ఐ టి యు సి నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు, మున్సిపల్ వర్కర్స్, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్, యూనియన్ ల కార్మికులు తో కలసి నినాదాల చేస్తు గొప్ప ర్యాలీ నిర్వహించారు.కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కార్మిక నియమానకులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలతో ముందుకు సాగారు. అనంతరం అంబేద్కర్ భవనం నందు కామ్రేడ్ జెల్ది భాగ్య శ్రీధర్ సభ ప్రాంగణంలో గురువారం నాడు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో జిల్లా రెండవ మహాసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ వెంకట సుబ్బయ్య, ఎఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చలసాని వెంకట రామారావు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం ఏఐటియుసి ఏర్పడినట్లు నాయకులు తెలిపారు. 1920 సంవత్సరం అక్టోబర్ 31న ముంబై నగరంలో ప్రారంభమైన ఈ కార్మిక సంఘం దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు. దేశంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులు తీవ్ర శ్రమదోపిడీకి గురవుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం అనేక పోరాటాలు నిర్వహించి దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మిక హక్కులను బలహీనపరుస్తోందని నాయకులు ఆరోపించారు. కార్మికులకు అనుకూలంగా విధానాలు తీసుకురావాలని ఈ మహాసభలో తీర్మానాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులు గా మార్చడం అన్యాయమని విమర్శించారు. వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, పేరుతో తీసుకొచ్చిన ఈ చట్టాలు కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉన్నాయని తెలిపారు. స్వాతంత్ర్యం సాధించి దాదాపు 75 సంవత్సరాలు గడిచినా దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమైందన్నారు. పోరాటాలు లేకుండా సమాజంలో మార్పు సాధ్యం కాదని ప్రజల పక్షాన నిలిచే పాలన కోసం కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల పై మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో రూ.3.31 లక్షల కోట్ల అప్పు చేయగా, ప్రస్తుత ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు కేవలం 22 నెలల్లోనే రూ.3.40 లక్షల కోట్ల అప్పు చేశారని విమర్శించారు. సమ్మె హక్కును హరించడం ద్వారా కార్మికుల స్వేచ్ఛను అణగదొక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. సామాజిక భద్రతగా ఉన్న ఈఎస్ఐ, భవిష్యనిధి వంటి ప్రయోజనాలు కార్మికులకు మాయమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై భరోసా కల్పించలేక పోతుందని యువత వలస కూలీలుగా మారి పక్క రాష్ట్రాలు కి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల్లో వారు ప్రాణాలను పణంగా పెట్టుకుని జీవించాల్సిన దుస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని నాయకులు తెలిపారు. కార్మిక హక్కుల సాధన కోసం పోరాటం మరింత ఉధృతం వేస్తామని స్పష్టం స్పష్టం చేశారు. కార్మికుల కనీస వేతనాలు పెంపుదల లేకుండా ఈ నల్ల చట్టాల ద్వారా అడ...

# పెన్ పవర్

## సెంట్రల్ ఆంధ్ర

కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలోవినతి పత్రం..




గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్ 09, తాడేపల్లి మండలం బ్రాహ్మనందపురం ఏరియాలో ఉన్న ఎ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సమావేశం 9--4--2026 గురువారం జరిగినది.గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం బ్రహ్మనందపురం ఏరియాలో ఉన్న ఎ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ గ్రూప్ సమావేశంలో పిల్లలు గుర్తించిన సమస్యలు గురించి సచివాలయం సిబ్బందికి వినతి పత్రం అందించటం జరిగినది.ఈ సమావేశంలో బ్రాహ్మనందపురం లో ఉన్న ముఖ్యమైన మూడు సమస్యలను పిల్లలు గుర్తించి ఆ సమస్యల గురించి సచివాలయం సిబ్బంది టి.లావణ్య మహిళా పోలీస్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వి.నారాయణరావు, ఆర్.రాజేశ్వరి హెల్త్ సెక్రటరీలకు వినతిపత్రం అందజేశారు.ముఖ్యంగా ఈ ఏరియాలో దోమలు ఎక్కువగా ఉన్నాయని, మురుగు కాలువలు పూడిక తీసి బ్లీచింగ్ చెల్లించాలని ,కొందరు పెద్దవారు మద్యం తాగి సీసాలు ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారని కొందరు త్రాగిన సీసాలు పగలుకొడుతున్నారని అటువంటి వాటి గురించి దండోరా లాంటి ప్రచారోద్యమం నిర్వహించాలని అర్జీ ద్వారా విన్నవిన్నవించుట జరిగినది. పిల్లలకు ఇలాంటి మంచి విషయాలు నేర్పించి, సమాజం పట్ల బాధ్యతా భావం మరియు గౌరవ భావాలు కలిగేలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం గొప్ప విషయమని గ్రామ ప్రజలు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ సేవలను అభినందించారు. ఈ విషయాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని సచివాలయం సిబ్బంది శానిటరీ సెక్రటరీ రవి కుమార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు మహిళా పోలీస్ టి లావణ్య, ఎ.పి.జె.అబ్దుల్ కలాం బాలల పార్లమెంట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు, మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దాం..




గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 09, రోజు రోజుకి మత్తు మహమ్మారి రాష్ట్రాన్నే కాదు దేశాన్ని, దేశయువతను చెడు మార్గంలో మల్లించే విధంగా పెద్ద పెద్ద యూనివర్సిటీ ల దగ్గరనుండి చిన్న స్థాయి కళాశాలలు, స్కూల్సా వరకూ వ్యాపించింది. దీనిని అరికట్టెందుకే మా చిన్న ప్రయత్నం అందుకే అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్న చేస్తున్న ఈ సైకిల్చే యాత్రే ఈ "దండి మార్చ్ 2.ా" ఈ సందర్భంగా ఈనెల 6 న ఎస్.వి యూనివర్సిటీ , తిరుపతినుండి ప్రారంభమైన ఈ యాత్ర నెల్లూరు, ఒంగోలు, బాపట్ల మీదుగా ఏప్రిల్ 13 న గుంటూరు జిల్లాకు చేరుకుంటుంది, అనంతరం విశాఖపట్నం వరకూ సాగి గీతం యూనివర్సిటీ సదస్సు తో ముగుస్తుంది . ఇక్కడ వడ్లమూడి లో ప్రముఖ విజ్ఞాన్ఇంజనీరింగ్ కళాశాల, ఆంధ్రా క్రిస్టియన్ కళాశాల లో సదస్సులు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం సంభందించి స్థానిక ప్రజా ప్రతినిధులు సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమద్ నసీర్ మరియూ జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ చే వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేసి ఆహ్వాన పత్రిక అందజేయటం జరిగిందని సంస్థ ఆంధ్రప్రదేశ్ మహిళా విభాగం కన్వీనర్ వుల్లూరి శ్రీలలిత తెలిపారు . ఈ నెలాఖరున విజయవాడ లో జరుగు ఈ దండి మార్చ్ 2.ా లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిధిగా విచ్చేస్తారు అని రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్తె వుల్లూరి శ్రీలలిత తెలిపారు..


# పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శానిటరీ ఇన్స్పెక్టర్ సస్పెండ్.కమిషనర్ మయూర్ అశోక్.




గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 09, గుంటూరు నగర ప్రజారోగ్య రక్షణలో కీలకమైన పారిశుధ్య నిర్వహణలో అధికారులు, కార్యదర్శుల నిర్లక్ష్యాన్ని సహించబోమని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు. గురువారం బాలాజీ నగర్, ఎల్బీ నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల తీరును పరిశీలించి, పారిశుధ్య పనులు సక్రమంగా జరగకపోవడంపై 3 వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ (ఇంచార్జి) బి.రాజేశ్వరిని విధుల నుండి సస్పెండ్, 16, 18, 19 సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు సాగర్, ఏసమ్మ, హనుమాన్ సింగ్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సిఎంఓహెచ్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య పనుల్లో ప్రజలు సంతృప్తి చెందేలా, పనితీరు మెరుగుపరుచుకోవాలని ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, ప్రజారోగ్య అధికారులు మరియు సచివాలయ కార్యదర్శుల పనితీరులో ఆశించిన మార్పు రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాలాజీ నగర్ రాజీవ్ గృహకల్ప మెయిన్ రోడ్ చెత్త కుప్పలు, డ్రైన్ లో మురుగు పారుదల లేకుండా ఉండడం, సచివాలయ కార్యదర్శులు పిన్ పాయింట్ ప్రోగ్రాంప్రకారం క్షేత్ర స్థాయిలో పనులు చేయించకపోవడం, డివిజన్ లో బాధ్యతాయుతంగా పారిశుధ్య పనులను పర్యవేక్షణ చేయడంలో ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యంపై ఇన్స్పెక్టర్ ని విధుల నుండి సస్పెండ్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. ఇప్పటికే శ్రీనగర్ ప్రాంతంలో ఇన్స్పెక్టర్, కార్యదర్శులకు షోకాజ్ లు జారీ చేసినా విభాగ పనితీరు మెరుగుదల లేదని, ఇక నుండి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయడం, కార్మికుల నూరు శాతం హాజరుపై ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు వహిస్తున్న నిర్లక్ష్యానికి వారే భాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. డిప్యూటీ కమిషనర్లు ప్రతి రోజు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, ఎవరైనా పనితీరు సరిగా లేకుంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. వార్డ్ ల వారిగా భవన నిర్మాణవ్యర్ధాలుశనివారం నాటికి క్లియర్ చేయాలన్నారు. బాలాజీ నగర్ రాజీవ్‌గృహ కల్ప వద్ద జరుగుతున్న డ్రైన్ వర్క్ వేగం చేపట్టాలని,నిర్మాణ అనంతరం వ్యర్ధాలను సదరు కాంట్రాక్టరే తొలగించాలని డిఈఈకి స్పష్టం చేశారు. త్రాగునీటి సరఫరా సమయాల్లో క్లోరిన్ తో పాటు, అమ్మోనియా నైట్రేట్ పరీక్షలు చేయాలని,కలుషితనీటి సరఫరా జరిగితే సంబందిత ఎమినిటి కార్యదర్శితోపాటుఏఈ,డిఈఈలు భాధ్యత వహించాలన్నారు. పర్యటనలో ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, డిఈఈ హనీఫ్, ఇంజినీరింగ్, ప్రజారోగ్యాధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# పెద్ద ముప్పును తప్పించే హెచ్‌పీవీ టీకా. పుణ్య సలిలా శ్రీవాస్తవ..





విజయవాడ, పెన్ పవర్, ఏప్రిల్, 09, ఒక్క టీకా పెద్ద ముప్పును తప్పిస్తుందని.. హెచ్‌పీవీ టీకా కార్యక్రమం విజయవంతంగా ముందుకెళ్తోందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ అన్నారు. గురువారం కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి పుణ్య సలిలా శ్రీవాస్తవ.. రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులతో కలిసి ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీని సందర్శించారు. హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు తీరుతెన్నులను పరిశీలించారు. అదేవిధంగా కార్యక్రమంపై స్థానికుల నుంచి అభిప్రాయాలను అడిగి తెలుసుకొన్నారు. సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) దేశంలో ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉందని.. సమయానికి టీకా వేయడం ద్వారా ఇది పూర్తిగా నివారించగల వ్యాధి అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్దిష్ట మార్గదర్శకాల ఆధారంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చురుగ్గా జరుగుతోందని వివరించారు. దేశంలోని బాలికలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును బహుమతిగా అందించేందుకు ఈ బృహత్తర కార్యక్రమం అమలవుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ రోణంకి గోపాలకృష్ణ, అడిషనల్ డైరెక్టర్ డా. సుబ్రమణ్యేశ్వరి, జేడీ డా. రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు..

# గుంటూరు....ఆక్స్ పర్డ్ కాలేజ్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 09, జెయి మెయిన్స్ పరీక్షలు పేక్ హాలిటికెట్లు ఇచ్చిన యాజమాన్యం అంటూతల్లి దండ్రులు ఆందోళన .నిన్న ఎగ్జామ్ వెళ్ళిన తర్వాత పెక్ హాలిటికెట్లు అంటూ తమని అనుమతించ లేదని విద్యార్థులు కన్నీరు మున్నీరు గా విలపిస్తున్న వైనం రెండు సంవత్సరాలు భవిష్యత్ నాశనం అయ్యిందని విద్యార్థులు ఆవేదన ఆక్స్ పర్డ్ కాలేజ్ వద్దకు చేరుకున్న పోలీసులు. నీట్ ఎగ్జామ్స్ కి 40 మంది పిల్లలు హాజరయ్యారని, జేఈఈ మెయిన్స్ సుమారు 15 మంది హాజరై నష్టపోయారని తెలిపిన పేరెంట్స్. వీరందరికీ గుంటూరులోని ఇందిరా ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజీలో




సెంటర్ ఇచ్చారని ఆవేదన. యాజమాన్యం తప్పుడు హాల్ టికెట్లను సృష్టించి ఒకే ఆధార్ నంబర్తో అందరికీ హాల్ టికెట్లు ఇచ్చిందని ఆరోపణ. విద్యార్థుల భవిష్యత్తు నాశనం అయిందని తల్లిదండ్రుల ఆవేదన. కాలేజీలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని వేడుకున్న పేరెంట్స్.

# పల్లెల అభివృద్ధిలో 'ప్రత్యేక' ముద్ర కనిపించాలి : ప్రత్తిపాటి

## ప్రత్యేకాధికారుల పాలనలో ప్రజలకు ఏ లోటూ ఉండకూడదు.
## అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యాన్ని సహించను.
## ఎంపీడీవోలకు మార్గ నిర్దేశం చేసిన మాజీమంత్రి.
## గ్రామాల అభివృద్ధిపై అధికారయంత్రాంగంతో ప్రత్తిపాటి సమీక్ష.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 09 : చిలకలూరిపేట : నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెల అభివృద్ధిలో అధికారయంత్రాంగం చురుకైన పనితీరు కనపరచాలని, సర్పంచుల పదవీకాలం ముగిసి, గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన మొదలైన నేపథ్యంలో, ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. మూడు మండలాల ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బందితో పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు.

పంచాయతీ నిధుల్ని మౌలిక వసతుల కల్పనకే వినియోగించండి

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పల్లెవాసులకు తాగునీటి కష్టాలు లేకుండా చూడాలని, గ్రామాలకు సురక్షిత నీరు అందించే చెరువుల్ని నీటితో నింపాలని, వేసవి ముగిసేవరకు ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తడానికి వీల్లేదని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల కంటే వేగంగా స్పందించాలన్నారు. రోడ్లు, కాలువల నిర్మాణం, పారిశుధ్య నిర్వహణ, వైద్యసేవల అందజేతలో ఎలాంటి తాత్సారం లేకుండా సకాలంలో స్పందించాలన్నారు. పంచాయతీల్లో నిధుల వివరాలపై అధికారుల్ని ఆరాతీసిన ప్రత్తిపాటి, ఉన్న కొద్దిపాటి నిధుల్ని మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు మాత్రమే వెచ్చించాలని స్పష్టంచేశారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని సహించబోనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చే సమస్యల్లో ముఖ్యమైన వాటిని గుర్తించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, పల్లెల అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర కనిపించాలని ప్రత్తిపాటి చెప్పారు.

సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

గ్రామాల అభివృద్ధి ప్రణాళికాబద్ధంగా జరగాలని, ప్రజా విజ్ఞప్తులు, సూచనల్ని యంత్రాంగం తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, ఎలాంటి నిర్లక్ష్యాన్ని, అలసత్వాన్ని సహించేది లేదని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల



పనితీరు, లక్ష్యాల సాధనలో అధికారులు, సిబ్బంది పోటీపడి పనిచేయాలన్నారు. సచివాలయ వ్యవస్థ పనితీరు మెరుగుపడాలని, సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, ఇకపై అలాంటి వాటిని ఉపేక్షించేదిలేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. ప్రభుత్వ వేగానికి తగినట్టు.. సిబ్బంది కూడా వేగం పెంచాలన్నారు. వేగవంతమైన, పారదర్శక పనితీరుతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ముందంజలో నిలపాల్సిన బాధ్యత ప్రత్యేకాధికారులదే అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మూడు మండలాల ఎంపీడీవోలు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వీరాంజనేయ సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు

## 200 మందికి అన్న ప్రసాద విస్తరణ పంపిణీ





పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 9:--- దేవాలయాల సెంటర్లో వెలిసి ఉన్న శ్రీ షిరిడి సాయి మందిరంలో ఈరోజు ఉదయం కాకడ హారతి అనంతరం పంచామృత పూర్వక కార్యక్రమం అలంకరణ నీరాజనం మంత్రపుష్ప తీర్థప్రసాద వితరణ 12 గంటలకి మధ్యాహ్నం హారతి అనంతరం అన్నప్రసాద పంపిణీ దాతలు పాలవెల్లి గోత్రం కొలుకులూరి శివన్నారాయణ ధర్మపత్ని ఆయేషా మరియు వళుళ్ల గోత్రం నాయుడు లక్ష్మీనారాయణ ధర్మపత్ని వెంకాయమ్మ కుమారుడు ఆదిత్య వారి కుటుంబ సభ్యుల సహకారంతో జరిగింది వారికి సాయి ఆశీస్సులు సాయంత్రం సంధ్యా హారతి రాత్రి సేజ్ హారతి పవళింపు సేవ జరిగాయి. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. సేవలో మహిళా భక్తులు చింతల శారద, వెలుగురి అరుణ, బేతవోలు నాగమణి,పోలూరి. కోటేశ్వరి పోలూరి ఉమామహేశ్వరరావు, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారని ఆలయ అర్చకులు దిలీప్ కుమారాచార్యులు తెలిపారు.

# చిలకలూరిపేటలో కారు బీభత్సం

## ఈగల్ బిర్యానీ రెస్టారెంట్ వద్ద టిఫిన్ హోటల్ ధ్వంసం
## పోలీసుల అదుపులో నిందితుడు -- కేసు నమోదు, కోర్టు రిమాండ్






చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 09 : చిలకలూరిపేట : పట్టణంలో మద్యం మత్తులో కారు నడిపిన యువకుడు సృష్టించిన బీభత్సం కలకలం రేపింది. స్థానిక ఈగల్ బిర్యానీ ఫ్యామిలీ రెస్టారెంట్ వద్దకు అతివేగంగా దూసుకొచ్చిన కారు హోటల్ ముందు ఉన్న ఇనుప బోర్డును బలంగా ఢీకొట్టి, పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్‌ను కూడా ధ్వంసం చేసింది. పోలీసుల కథనం ప్రకారం, విజయవాడ గుణదలకు చెందిన ఇందుపల్లి హరీష్ (32) గురువారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో మద్యం సేవించి అతివేగంగా కారు నడుపుతూ సర్వీస్ రోడ్డులోకి దూసుకెళ్లాడు. ఈ క్రమంలో రెస్టారెంట్ ముందు ఉన్న బోర్డును ఢీకొనడంతో పాటు పక్కనే ఉన్న టిఫిన్ హోటల్ సామాగ్రి పూర్తిగా ధ్వంసమైపోయింది. ఘటన సమయంలో కారులో ముగ్గురు యువతులు, ఇద్దరు యువకులు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడం ఉపశమనం కలిగించినప్పటికీ, హోటల్ యాజమాన్యం భారీ నష్టాన్ని చవిచూసింది.

పోలీసుల చర్యలు

సమాచారం అందుకున్న అర్బన్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, మద్యం మత్తులో ఉన్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని, రోడ్డుపై పడిన బోర్డును తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

రిమాండ్‌కు తరలింపు

మద్యం సేవించి వాహనం నడిపినట్లు నిర్ధారణ కావడంతో హరీష్‌పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వరూపరాణి, స్పెషల్ ఆఫీసర్ నాగరాజు...

రెంటచింతల పెన్ పవర్, ఏప్రిల్, 09:: రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రతకు పేరుగాంచిన రెంటచింతలలో ఆ ప్రతాపాన్ని చూపిస్తున్నాయని నిర్లక్ష్యంగా ఉంటే వడదెబ్బ సోకే ప్రమాదం వుందని వదులుగా వుండే దుస్తులను ధరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ నాగరాజు కోరారు. గురువారం మండల కేంద్రమైన రెంటచింతలలోని పంచాయతీ కార్యాలయంలో స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై వడదెబ్బ నివారణ చర్యలు, హెచ్పీవీ వ్యాక్సిన్ తదితర విషయాలను గురించి వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలనే ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆరోగ్యదర్శిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో స్వరూపరాణి, డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నారాయణ, టీడీపీకి చెందిన సుమంత్ రెడ్డి, రామకృష్ణ మహిళాపోలీసులు, వెల్ఫేర్ అసిస్టెంట్స్, ఏఎన్ ఎం,డిజిటల్ అసిస్టెంట్స్, ఆశా, అంగన్వాడీ, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ చేసిన అమరావతి పోలీసులు

అమరావతి పెన్ పవర్, ఏప్రిల్, 09: మార్చి 26న సెల్ ఫోన్ పోయినట్లు గుడిసె సతీష్ అమరావతి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. సీఐ అచ్చయ్య పల్నాడు జిల్లా పోలీసులు సాంకేతిక ఆధారిత పోలీసింగ్ సాధనాలను ఉపయోగించి తక్కువ కాల వ్యవధిలో పోగొట్టుకున్న సెల్ ఫోన్ విజయవంతంగా గుర్తించి సరైన ధ్రువపత్రాలు చూసినానంతరం గుడిసె సతీష్ కు అమరావతి సర్కిల్ ఇన్స్పెక్టర్ అచ్చయ్య అందించారు. మొబైల్ ఫోను చేతకంగా గుర్తించి నా అమరావతి పోలీసులకు సాంకేతిక సిబ్బందికి ఎస్పీకి గుడిసె సతీష్ అభినందనలు తెలిపారు



# స్వచ్ఛ ఆంధ్రకు కలిసికట్టుగా కృషి చేయాలి: ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు

చీరాల (బాపట్ల) : పెన్ పవర్, ఏప్రిల్, 09:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు పిలుపునిచ్చారు. గ్రామాల అభివఅద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. శనివారం వేటపాలెం మండలంలోని గ్రామ పంచాయతీలో నిర్వహించిన సాస ప్రోగ్రామ్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత అవగాహన కల్పిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి వేటపాలెం మెయిన్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి తీవ్రమైన హానిని కలిగిస్తోందని దీన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించని ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలన్నారు. గ్రామాల్లో శుభ్రత, పరిశుభ్రతను కాపాడటం ద్వారా



ఆరోగ్యకరమైన జీవన విధానం సాధ్యమవుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గీత,ఎంపీడీఓ ఎం రాజేష్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది స్థానిక నాయకులు దోగుపర్తి బాలకృష్ణతో పలువురు పాల్గొన్నారు.

# వేగవంతం : బాపట్ల ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్

బాపట్ల : పెన్ పవర్, ఏప్రిల్, 09:బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ మంగళవారం సూర్యలంక తీర ప్రాంతంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. గత మార్చి నెలలో పనులను పర్యవేక్షించిన ఆయన, మొత్తం రూ.97.52 కోట్ల వ్యయంతో సూర్యలంక తీర ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే పనుల పురోగతిని తెలుసుకునేందుకు మళ్ళీ ఈరోజు సందర్శించారు. నిర్మాణ పనులలో రాజీపడకుండా, నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నారో లేదో ఆయన స్వయంగా తనిఖీ చేశారు. పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, పర్యాటకులకు అన్ని వసతులు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# అమరావతికి ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు ఏర్పాట్లు





అమరావతి పెన్ పవర్, ఏప్రిల్, 09: ముఖ్యమంత్రి అమరావతి పర్యటనను దృష్టిలో ఉంచుకుని, పల్నాడు జిల్లా కలెక్టర్ అమరావతిని సందర్శించి జరుగుతున్న ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ కాలచక్ర మ్యూజియాన్ని కూడా పరిశీలించారు. కాలచక్రం మ్యూజియంలో కలెక్టర్ కు ప్రాముఖ్యత కలిగిన కాలచక్రం మ్యూజియం ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేసిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, జిల్లా పర్యాటక మండలి సభ్యులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కృత్తికా శుక్లాకు తరువాత శాలువాతో సన్మానం చేసి బుద్ధుని చరిత్ర బుక్ ను, బుద్ధుని ప్రతిమ ను బహుకరించిన జిల్లా పర్యాటక మండలి సభ్యులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోలా వెంకటేశ్వరరావు సందర్శన సమయంలో, కలెక్టర్ క్రింది సూచనలు జారీ చేశారు:కాలచక్ర మ్యూజియంలో శుభ్రత పనులను తక్షణమే ప్రారంభించాలి. లండన్ ప్రదర్శనలో ప్రదర్శించబడిన స్మారక చిహ్నాలను వీలైనంత త్వరగా అమరావతిలోని కాలచక్ర మ్యూజియంలో వాటి ప్రదేశాలలో ఏర్పాటు చేయాలి. పెండింగ్‌లో ఉన్న విద్యుత్ పనులను అత్యవసర ప్రాతిపదికన పూర్తి చేయాలి. మ్యూజియాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు కనీస అవసరమైన పనులను పూర్తి చేసి, వెంటనే కార్యకలాపాలు ప్రారంభించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించారు. అదనంగా, అమరావతిలో పర్యాటక అభివృద్ధి కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించేందుకు సంబంధిత అధికారులతో 15.04.2026 న సమావేశం ఏర్పాటు చేయబడింది.

దయచేసి పై విషయాన్ని గమనించి అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కృతిక శుక్లాతో పాటు పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ, ఏపిటిడిసి యూనిట్ ఇంఛార్జి మణికుమార్,డిఇ కుమార్, తహశీల్దార్ డానియేల్,, ఎంపిడివో శివపార్వతి, జిల్లా పర్యాటక అభివృద్ధి మండలి సభ్యులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కోలా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు

# అమరావతి రాజు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా ప్రకటించాలి

అమరావతి పెన్ పవర్, ఏప్రిల్, 09: ప్రభుత్వ స్థాయిలో ప్రక్రియ ప్రారంభం అమరావతి ప్రాంత అభివృద్ధికి అపారమైన సేవలు చేసిన మహనీయుడు, "అమరావతి రాజు"గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతిని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 27న రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా ప్రకటించాలన్న విజ్ఞప్తిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యువజన అభివృద్ధి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ జారీ చేసిన మెమోలో, అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షుడు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు పంపిన ప్రతిపాదనను పరిశీలించి తదుపరి చర్యల కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్, విజయవాడ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కు పంపినట్లు పేర్కొన్నారు. చరిత్రలో అమరావతి రాజుగా ప్రసిద్ధి చెందిన వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 18వ శతాబ్దంలో అమరావతిని రాజధానిగా అభివృద్ధి చేసి, ప్రాంతీయ ప్రజల సంక్షేమానికి విశేషంగా కృషి చేశారు. ఆయన కాలంలో అనేక దేవాలయాల నిర్మాణం, పునర్నిర్మాణం జరగడంతో పాటు ధర్మశాలలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించారు. అమరావతి ప్రాంతంలో ఆలయాలు, గోపురాలు నిర్మించి హిందూ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించారు. పేదలకు, యాత్రికులకు విస్తృతంగా దానధర్మాలు చేయడం ద్వారా ఆయన పేరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచింది. అటువంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర ప్రభుత్వ ఉత్సవంగా ప్రకటించడం ద్వారా ఆయన చేసిన సేవలు, దాతృత్వం మరియు సాంస్కృతిక వారసత్వం రాష్ట్ర ప్రజలకు మరింతగా పరిచయం అవుతాయని భావిస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం చర్యలు ప్రారంభించడం పట్ల డాక్టర్ జాస్తి వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేస్తూ, అమరావతి రాజు వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చరిత్ర, సేవలు మరియు దానధర్మాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి ఇది



ఒక ముఖ్యమైన ముందడుగు అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటుందనే ఆశాభావాన్ని డాక్టర్ జాస్తి వీరాంజనేయులు వ్యక్తం చేశారు

# ప్రజారంజక పాలనే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం -సీఎం చంద్రబాబు నాయుడు.

## సరిహద్దు వివాదాలు రాకుండా రీ-సర్వే. -పాసుపుస్తకాల పంపిణీ.






భట్టిప్రోలు పెన్ పవర్, ఏప్రిల్, 09: రాష్ట్రంలో ప్రజలకు ఒక అనుగుణంగా పాలన సాగించడమే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం బాపట్ల జిల్లా,వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా సూరేపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజావేదిక సభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కార్యక్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి,భూ రికార్డుల వివరాలను తనిఖీ చేసి రైతు ఉప్పాల నాంచారయ్యకు పట్టాదారు పాస్ పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ,భూమి అనేది ఆస్తి మాత్రమే కాకుండా అది జీవనాధారం,భద్రత, గౌరవమని పేర్కొన్నారు. గత పాలనలో ప్రజల భూమిపై కన్నేసి కబ్జాలు,రికార్డుల తారుమార్లు జరిగాయని విమర్శించారు. ఇప్పటికే 21.23 లక్షల పాస్ పుస్తకాలు ఇచ్చామని,జూలై నాటికి మరో 9 లక్షలు, 2027 మార్చి నాటికి 80 లక్షల పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తామని తెలిపారు. కరెన్సీకి వాడే టెక్నాలజీతో ఈ పాస్ పుస్తకాలను భద్రంగా తయారు చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. భూమి అనేది ఆస్తి మాత్రమే కాదు,అది జీవనాధారం,భద్రత, గౌరవమని సీఎం పేర్కొన్నారు. గతంలో ప్రజల భూములను కాజేశారని ఆరోపించారు. వేమూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సీఎం చంద్రబాబు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. భట్టిప్రోలు--పెసర్లంక రోడ్డుకు (పెదపలివర్రు దగ్గర బ్రిడ్జి ) రూ. 2 కోట్లు, జవ్వలపాలెం, తిప్పలకట్ట గ్రామ ప్రాంతం లో 1,350 ఎకరాల భూమి కోతకు గురికాకుండా రూ. 2.54 లక్షలు, వేమూరు లో ఫైర్ స్టేషన్,జంపనిలో షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఎం ఎస్ ఎం ఈ పార్కుకు ఏర్పాటుకు 77 ఎకరాలు మంజూరు చేసినట్లు సీఎం వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, రాష్ట్రంలో సుపరిపాలన,సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. గత పాలనలో రాష్ట్ర వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ముఖ్యంగా రెవెన్యూ వ్యవస్థలో జరిగిన లోపాల వల్ల భూ వివాదాలు పెరిగాయని పేర్కొన్నారు. ప్రజల ఆస్తులపై భరోసా కల్పించేందుకు భూ రికార్డులను పూర్తిగా శుద్ధి చేస్తూ "మీ భూమి--మీ హక్కు"కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రీసర్వే 2.0 ప్రక్రియను 2027 మార్చి నాటికి పూర్తి చేసి,రాష్ట్రవ్యాప్తంగా 1.12 కోట్ల పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో సర్వీస్ ఇనామ్ భూముల సమస్యలను పరిష్కరించేందుకు 22ఏ జాబితా నుంచి లక్షల ఎకరాలను తొలగిస్తున్నామని రైతుల హర్షధ్వానాల మధ్య ఆయన ప్రకటించారు. పేద కుటుంబాలకు భారీగా లబ్ధి చేకూరుతుందని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించామని, భవిష్యత్తులో పెంపు ఉండదని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక విధానాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రాష్ట్రానికి అంకితం చేస్తామని, కృష్ణా డెల్టాకు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు భూ వివాదాలు,కుటుంబ గొడవలు నివారించాలని, అనవసర కేసులు పెట్టుకోవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు, మంత్రులు అనగాని సత్య ప్రసాద్, గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ ప్రత్యేక కార్యదర్శి విజయలక్ష్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ఠ,ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# భట్టిప్రోలు వైద్యశాలను 30 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేయండి--తూనుగుంట్ల.

భట్టిప్రోలు పెన్ పవర్, ఏప్రిల్, 09: మండల కేంద్రమైన భట్టిప్రోలు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచమని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా భట్టిప్రోలు పర్యటన సందర్భంగా హెలి ప్యాడ్ వద్ద స్థానిక శాసనసభ్యులు నక్కా ఆనందబాబు ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. భట్టిప్రోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని మరియు మండల కేంద్రమైన భట్టిప్రోలు లో బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని వివరించారు,అలాగే గత సంవత్సరం కృష్ణా నదిలో పడి చనిపోయిన గార్యాల కోటయ్య ఆకస్మిక మృతి సందర్భంగా ప్రభుత్వ ఆర్థిక సహాయం చేయవలసినదిగా కోరుతూ జిల్లా కలెక్టర్ సిఫార్సులు చేసిన మేరకు ఆర్థిక సహాయం అందించమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞాపన పత్రాన్ని అందించారు.



# తల్లి. శిశు పోషణ పై అవగాహన కల్పించాలి...

నిజాంపట్నం:-ఏప్రిల్ 9, పెన్ పవర్, ఏప్రిల్, 09:ప్యాకేజ్ ఫుడ్ తినటం వల్ల పిల్లల్లో పోషకాహార లోపం ఏకగ్రత లోపం చురుకుదనం లోపించడం జరుగుతుందని అందువల్ల స్థానికంగా దొరికే ఆహార పదార్థాలకు అధిక ప్రాముఖ్యత ఇవ్వాలని నిజాంపట్నం ప్రభుత్వప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ స్వప్న, డాక్టర్ అనూష అన్నారు. గురువారం నిజాంపట్నం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు. అనంతరంపోషణ పక్వాడలో భాగంగా ఈరోజు అనగా 7 4 26 నిజాంపట్నం గ్రామములోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పల్లపట్ల సిడిపిఓ ఎం అనసూయ ఆధ్వర్యంలో గర్భవతులకు బాలింతలకు మరియు వారి కుటుంబ సభ్యులకు తల్లి మరియు శిశు పోషణ పై మెదడు అభివృద్ధికి ప్రారంభ దశలపై మరియు జంక్ ఫుడ్ మరియు ప్యాకేజ్ ఫుడ్ ప్రమాదాలపై అవగాహన




కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ శ్రీమతి ఎం అనసూయ గారు మాట్లాడుతూ తల్లి మరియు శిశు పోషణ మొదటి 1000 రోజులు అనగా శ్రీ గర్భము దాల్చినప్పటి నుండి ప్రసవం జరిగి రెండు సంవత్సరములు వరకు ఉండే కాల పరిమితిని పిల్లలలో రెండు సంవత్సరముల లోపు మెదడు అభివృద్ధి 80% జరుగుతుంది అని ఈ దశ చాలా కీలక మంచి అలవాట్లు మంచి పౌష్టిక ఆహారానికి ప్రాముఖ్యత ఇవ్వాలి అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు. గర్భిణీ స్త్రీలు. అంగన్వాడీ వర్కర్లు. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# భావి తరాల మానసిక ఆరోగ్యానికి పునాదులు వేద్దాం





,గుంటూరు, పెన్ పవర్, ఏప్రిల్, 09: భావి తరాల మానసిక ఆరోగ్యానికి పునాదులు వేద్దామని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు. పోషణ పఖ్వాడ పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు, ముఖ్యంగా ఆరు సంవత్సరాల లోపు చిన్నారుల మానసిక ఆరోగ్యం మెరుగుదల థీమ్ తో పక్షోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పక్షోత్సవాలు ఏప్రిల్ 9 నుండి 23వ తేదీ వరకు జరుగుతుందని చెప్పారు. పక్షోత్సవాల కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఇందులో అన్ని శాఖలను సమన్వయం చేయాలని, ప్రజా ప్రతినిధులను సైతం భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఆరు సంవత్సరాల చిన్నారులలో మానసిక ఆరోగ్యం పెంపుదలకు అవసరమగు అన్ని కార్యక్రమాలు చేపట్టాలని, ముఖ్యంగా స్క్రీన్ టైం బాగా తగ్గించాలని అన్నారు. తల్లిదండ్రులు చిన్నారులతో ఎక్కువసేపు సమయం గడపడం, బంధువులు, స్నేహితులతో బంధుత్వాలను పిల్లలకు తెలియజేసి వారితో మంచి స్నేహభావం పెరుగుటకు అవకాశం కల్పించడం, ఆటపాటల వైపు దృష్టి మరల్చటం వంటి కార్యక్రమాల ద్వారా స్క్రీన్ టైం కు దూరంగా పెట్టవచ్చని చెప్పారు. బంధుత్వాల వలన మానసిక ఆరోగ్యం పెరుగుతుందని, యుక్త వయసులో చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండగలరని చెప్పారు. బంధుత్వాలు,హూహూకుటుంబ వ్యవస్థ ప్రోత్సాహం ఉండటం వలన డిప్రెషన్ వంటి అంశాలకు లోను కాకుండా ఉండగలరని చెప్పారు. పక్షోత్సవాల్లో భాగంగా తల్లిదండ్రులకు, ప్రజలకు పోషకాహార విలువలు, పోషకాహార వంటలు చేయడం, రంగోలి, రక్తహీన తగ్గించడం అంశాల పట్ల పోటీలను నిర్వహించడం వలన అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో న్యూక్లియర్ ఫ్యామిలీస్ ఏర్పడడమే కాకుండా తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగ నిర్వహణకు వెళ్లడంతో చిన్నారులు ఒంటరిగా ఉండాల్సిన పరిస్థితులుహూహూఏర్పడుతున్నాయని, ఇటువంటి పరిస్థితుల నుండి వారి భావోద్వేగాలను కాపాడుటకు తల్లిదండ్రులు ఎక్కువ సమయం కేటాయించవలసిన అవసరం ఉందని సూచించారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం కోసం కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలి - శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు తీసుకురావాలి'

గుంటూరు పెన్ పవర్, ఏప్రిల్, 09: గుంటూరు శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నివారించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టశీ కోసం కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు శివసేన పార్టీ వినోదుల నరసింహారావు డిమాండ్ చేశారు. తెలంగాణాలో అత్తాపూర్‌లో జరిగిన న్యాయవాది ఖదీర్ హత్యను మరియు మన రాష్ట్రంలో మొన్న అన్నమయ్య జిల్లాలో జరిగిన యువ న్యాయవాది ఎల్లయ్య హత్యను తీవ్రంగాఖండించారు .నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. న్యాయవాదులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తక్షణం న్యాయవాదుల భద్రతా చట్టం అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఎంతోమంది న్యాయవాదులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం ఇంతవరకు న్యాయవాదుల రక్షణ చట్టం తేకపోవడం దుర్మార్గమన్నారు. న్యాయవాదులకు రక్షణ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. న్యాయవాదులకు రక్షణచట్టం లేకపోవడం వల్లే కేసుల విషయంలో ప్రతీకార దాడులు బెదిరిం పులు, అవమానాలు జరుగుతున్నాయని, రక్షణ చట్టం అమలు చేయాలని అధ్యక్షులు నరసింహారావు కోరారు.



న్యాయవాదుల రక్ష ణ చట్టం అమలుచేయాలని కోరుతూ, రాష్ట్రంలోని జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనాలు, లైబ్రరీ ఏర్పాటుకు రుణాలు ఇవ్వాలన్నారు. న్యాయవాదుల సంక్షేమం కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించి, హైకోర్టులో న్యాయమూర్తుల నియామకంలో న్యాయవాదుల కోటా నుంచి భర్తీ చేయాలని కోరారు. న్యాయవాదులపై దాడికి పాల్పడే వారికి సకాలంలో శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# అమ్మ నేర్పిన భాషే కంటి చూపు లాంటిది

## భారతీయతే మన అసలైన గుర్తింపు
## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఉద్బోధన





చిత్తూరు,పెన్ పవర్, ఏప్రిల్ 09, మాతృభాషపై అపారమైన మమకారం, భారతీయతపై గర్వభావం,విద్యార్థుల జీవితంపై విలువల బోధన ఈ మూడింటిని సమన్వయపరుస్తూ భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు చిత్తూరులో విద్యార్థినులను ఉత్తేజపరుస్తూ ప్రసంగించారు. చిత్తూరులోని ఎన్ పి సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన 44వ వార్షికోత్సవం, స్నాతకోత్సవం,నూతన వసతి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు.ముందుగా హాస్టల్ భవనాన్ని ప్రారంభించి,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు బంగారు పథకాలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను ఉద్దేశించి ఆయన చేసిన ప్రసంగం సభను ఆకట్టుకుంది.మనం ఎక్కడికి వెళ్లినా, ఎలాంటి భాషలు నేర్చుకున్నా ముందుగా మాతృభాషను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. మనం తెలుగు వాళ్లమని గర్వంగా చెప్పుకోవాలని, మాతృభాషను మరిచిపోవడం అంటే తల్లిని మరిచి పోయినట్టేనని స్పష్టం చేశారు.కన్నతల్లి,జన్మభూమి, మాతృభాష, మాతృదేశం,గురువును మరచిపోయేవాడు మానవుడే కాదని గుర్తుచేశారు. అమ్మ భాష కంటి చూపు వంటిదని,ఇంగ్లీష్ భాష కళ్లద్దాల వంటిదని ఆయన ఇచ్చిన ఉపమానం సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కంటి చూపు ఉంటేనే కళ్లద్దాలు ఉపయోగపడతాయని, కంటి చూపే లేకపోతే ఎంత ఖరీదైన కళ్లద్దాలు పెట్టుకున్నా ప్రయోజనం లేదని వివరించారు. అందుకే ఇంట్లో,వీధిలో, గుడిలో,బడిలో ఎక్కడైనా మన మాతృభాషలోనే మాట్లాడాలని సూచించారు.మన కట్టు,మన బొట్టు,మన బాట,మన ఆట,మన పాట,మన భాష,మన యాస,మన గోస మాత్రమే కాదు,మన భావవ్యక్తీకరణ మొత్తం కూడా తెలుగులోనే ఉండాలని చమత్కారంగా చెప్పారు. భారతీయతపై మాట్లాడుతూ,భాషలు, వేషాలు,సంస్కృతులు వేరైనా మనమంతా ఒకే దేశానికి చెందిన వారమని పేర్కొన్నారు. ముందుగా నేను భారతీయుడిని అని చెప్పుకోవాలి,ఆ తర్వాతనే ప్రాంతం, భాష,వ్యక్తిగత వివరాలు చెప్పుకోవాలని సూచించారు. వివిధత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని,అదే మన బలమని అన్నారు.విద్యార్థుల దినచర్యపై కూడా ఆయన స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు.ఉదయం సూర్యోదయానికి ముందే నిద్రలేవడం అలవాటు చేసుకోవాలని, ప్రతిరోజూ వ్యాయామం,యోగా చేయాలని సూచించారు. ఇప్పుడు మీరు నడిస్తే రేపు మీ నడత బాగుంటుందని పేర్కొన్నారు. క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, కబడ్డీ,ఖోఖో,వాలీబాల్, బ్యాడ్మింటన్ వంటి ఆటల్లో పాల్గొనాలని ప్రోత్సహించారు. యోగా రాజకీయాల కోసం కాదని,శరీర ఆరోగ్యానికి అవసరమని సరదాగా వ్యాఖ్యానించారు. ఆహారపు అలవాట్లలో మార్పు అవసరమని చెబుతూ,రాగి, జొన్నలు,సజ్జలు వంటి సంప్రదాయ ధాన్యాలను ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు.పాలిష్ చేసిన తెల్లబియ్యం అధికంగా తినడం వల్ల మధుమేహం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మహిళా విద్యపై ప్రత్యేకంగా దృష్టి పెట్టిన ఆయన,ఒక అబ్బాయిని చదివిస్తే ఒక వ్యక్తి మాత్రమే చదివినట్టే కానీ ఒక అమ్మాయిని చదివిస్తే కుటుంబమంతా చదివినట్టేనని పేర్కొన్నారు.మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలని, భవిష్యత్తులో రాజకీయాల్లో వారికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని తెలిపారు. కుటుంబ విలువలపై కూడా ఆయన స్పష్టంగా మాట్లాడారు. తల్లిదండ్రులతో సమయం గడపాలని, ఎప్పుడూ ఫోన్లు, టీవీలతోనే కాలం గడపకూడదని సూచించారు. సామాజిక మాధ్యమాల వినియోగం అధికమై, అవి అసామాజిక మాధ్యమాలుగా మారుతున్నాయని వ్యాఖ్యానించారు. రాత్రి తొందరగా నిద్రపోయి, ఉదయం త్వరగా లేవడం అలవాటు చేసుకోవాలని చెప్పారు. తన వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ,చిన్నప్పుడే తల్లిని కోల్పోయినా తాతయ్య,అమ్మమ్మ ఇచ్చిన విలువల వల్లే ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు.చదువులతో పాటు ప్రాపంచిక జ్ఞానం, మంచి విలువలు జీవితంలో ఎంతో అవసరమని అన్నారు. చివరగా విద్యార్థులకు స్పష్టమైన సందేశాన్ని ఇస్తూ విదేశాలకు వెళ్లి నేర్చుకోవాలని, సంపాదించాలని కానీ తిరిగి స్వదేశానికి వచ్చి సేవ చేయాలని సూచించారు. తల్లిదండ్రులను గౌరవించాలని, స్వగ్రామానికి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. మహిళలు రాబోయే అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు.జై హింద్ అంటూ తన ప్రసంగాన్ని ముగించారు.జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన వెంకయ్య నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇందులో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, సిపిడిసి సెక్రటరీ ఎన్ పి వెంకటేశ్వర చౌదరి తదితరులు కూడా మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ.దుర్గారామకృష్ణ, శైలజ తేజోమూర్తి, వెంకటరమణ,డాక్టర్ కే. మనోహర్,డాక్టర్ జి. ఉషారాణి, అధ్యాపకులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న హోం మంత్రి అనిత

ఏలూరు : పెన్ పవర్, ఏప్రిల్, 09: అప్పన్నవీడులో గురువారం అభయాంజనేయ స్వామివారిని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి, వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఆలయ పాలకవర్గం చైర్మన్ మంత్రికి అభయ ఆంజనేయ చిత్రపటాన్ని బహూకరించారు. హోంశాఖ మంత్రి అనితకు సాంప్రదాయబద్ధంగా చీర, సారెను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అందించారు. హోం మంత్రి వెంట ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), రాష్ట్ర అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జలదంకి లో సామాజిక తనిఖీ ప్రజావేదిక
# రూ. 1.18 లక్షల రికవరీ తేల్చిన అధికారులు



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఏప్రిల్ 9 జలదంకి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో గురువారం ఉపాధి హామీ పనులపై 17వ విడత సామాజిక తనిఖీ బహిరంగ ప్రజావేదికను నిర్వహించారు. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 1-4-2024 నుండి 31-3-2025 వరకు జలదంకి మండలంలోని 17 పంచాయతీలలో 8.89 కోట్ల రూపాయలతో పనులు చేపట్టారు. ఈ పనులకు సంబంధించి గత పది రోజుల నుండి విలేజ్ సోషల్ ఆడిటర్స్ గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. వీరు చేపట్టిన తనిఖీలతో జిల్లా అడిషనల్ పీడీ స్వరూప్, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ విజయలక్ష్మి, ఏపీడి మృదుల లు సామాజిక తనిఖీ బహిరంగ వేదికపై జరిగిన పనులపై విచారణ చేపట్టారు. ఈ పనులకు సంబంధించి ప్రతి పంచాయతీలో జరిగిన పనులను మొక్కుబడిగా చదువుకుంటూ పోవడం కనిపించింది. సెర్ఫ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటకుండా బిల్లులు చేయడం, నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ నిర్వహణ పేరుతో బిల్లులు చేయడం, అన్ని పంచాయతీలలో మస్టర్లు సక్రమంగా లేకపోవడం, పనుల వివరాలు ఏం బుక్ లలో నమోదు చేయకపోవడం తదితరాలపై అధికారులు ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 17 పంచాయతీలో జరిగిన అవకతవకలపై రూ. 1.18 లక్షల రికవరీకి ఆదేశించారు.

అలాగే ఏపీడీ ఎంక్వయిరీ కి రూ. 27,300 ప్రతిపాదించారు. ఉపాధి పనులను పారదర్శకంగా చేపడుతూ రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అధికారి కిషోర్, ఎంపీడీవో శ్రీధర్, ఎస్ఆర్పి సుబ్బారావు, ఏపీఓలు శ్రీనివాసులు, శ్యామల, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమంతో దూసుకెళ్తున్న అమర్

## ప్రజా సమస్యలు అడిగి తెలుసు కుంటున్న ఎమ్మెల్యే
## ఎండను సైతం లెక్క చేయక ఎమ్మెల్యే వెంట నడుస్తున్న నాయకులు





పలమనేరు,పెన్ పవర్, ఏప్రిల్ 09, వి.కోట మండలంలో మీ ఊరికి -మీ ఎమ్మెల్యే కార్యక్రమం పేరిట శాసనసభ్యులు అమరనాథ రెడ్డి రెండు రోజులుగా చేపడుతున్న విస్తృత పర్యటనకు అపూర్వ స్పందన లభిస్తోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఇప్పటిదాకా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించడమే గాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించారు. అందులో భాగంగా గురువారం మండలంలోని నెర్నిపల్లి,బోడిగుట్లపల్లి పంచాయతీల పరిధిలోని గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు.మొదట నెర్నిపల్లి పంచాయతీ లోని పైపల్లె లో పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించి, స్థానికులతో మమేకమయ్యారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోగా గ్రామానికి చెందిన రైతులు దశాబ్దాల నుంచి తమ అనుభవంలో ఉన్న 14 ఎకరాల భూములకు సంబంధించిన పట్టాల సమస్యపై ఆయనకు వివరించి ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అక్కడికక్కడే ఆయన స్పందిస్తూ జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను తెలియజేశారు.ఇది వందశాతం జెన్యూన్ కేస్ అని,అర్హులైన ప్రతి రైతుకు న్యాయం జరగాలని,వెంటనే నివేదిక పంపాలని కలెక్టర్ను ఆయన కోరారు.దానిపై స్పందించిన కలెక్టర్ త్వరలో జరగనున్న జిల్లా కమిటీ సమావేశంలో ఈ అంశాన్ని పొందుపరచి సమస్య పరిష్కరానికి కృషి చేస్తామన్నారు. అనంతరం సాయి గార్డెన్-2 లో పర్యటించిన ఆయనకు స్థానికులు నీటి సమస్యపై విన్నవించుకున్నారు. అక్కడి నుంచి రామాపురంలో పర్యటించిన ఆయన టిడిపి కార్యకర్తను పరామర్శించి అతను ఆరోగ్య పరిస్థితి పై వాకబు చేశారు. తదనంతరం మిట్టురులో 11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును , దెయ్యాలపల్లి, నెర్నిపల్లిలలో కేపీ రోడ్డు నుంచి వయా రామాపురం - మిట్టురు వరకు రూ.237 లక్షలతో నిర్మించిన రోడ్డును ప్రారంభించి శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు.నీలం దాసర్లపల్లిలో రూ.7.8లక్షల సిసి రోడ్డును ఆయన ప్రారంభించారు.ఇక అదేవిధంగా మధ్యాహ్నం బోడిగుట్ల పల్లి పంచాయతీ పరిధిలోని బోడిగుట్ల పల్లిలో రూ.18 లక్షల సిసి రోడ్డు,దొడ్డిపల్లిలో రూ. 37లక్షలతోనూ, ఎర్రంపల్లిలో రూ.50 లక్షలతో నిర్మించిన రోడ్లను ఆయన ప్రారంభించారు. మరోవైపు ఇదే పంచాయతీలోని చల్లపల్లి,చాడేపల్లి, తిరుమల పిచ్చి గుంట పల్లిలలోనూ ఆయన పర్యటించి ప్రజల ముంగిటికెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో రోడ్లు,మౌళిక వసతులు,వందశాతం శాశ్వత నీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.

ఎండను సైతం లెక్క చేయని ఎమ్మెల్యే.. అభివృద్ధిని హర్షిస్తూ వెంట నడుస్తున్న నాయకులు

ప్రజల కష్టాలను తీర్చడమే లక్ష్యంగా నిరంతరం ప్రజా సేవే తన ధ్యేయంగా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి నిరూపిస్తూ వి.కోట మండలంలో తన పర్యటన సాగిస్తున్నారు.

ప్రస్తుతం ఎండలు ఠారెత్తిస్తున్నప్పటికీ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిని చూపుతున్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి నియోజకవర్గంలోని అన్ని మండలాలలో రోడ్డు పనులను ఆయన పూర్తి చేయించడం, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న ఆయన పని తీరుపై మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాలలో ఏఎంసి చైర్మన్ రాజన్న, కూటమి నాయకులు ఆర్వీ బాలాజీ, రామచంద్ర నాయుడు, రాంబాబు,ఈశ్వర్ గౌడ్,ధీరజ్,శభరీష్, మురుగేష్ లతో పాటు జనసేన నాయకులు దిలీప్ కుమార్,బాబు, మరియు నెర్నిపల్లి పంచాయతీ నాయకులు జిలాని, రిజ్వాన్,నాగరాజు, బోడిగుట్ల పల్లి పంచాయతీ నాయకులు ప్రకాష్, క్రిష్ణప్ప,రాజన్న, ఆనందప్ప,వినోద్, సుబ్రహ్మణ్యం,చంద్రప్ప, మంజునాథ్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సాయంతో బుచ్చిరెడ్డిపాలెం లోని శ్రీ కనక దుర్గమ్మ గుడిని అభివృద్ధి చేస్తామని





బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 9. నూతనంగా ట్రస్ట్ బోర్డ్ కమిటీ గౌరవాధ్యక్షులుగా పదవి చేపట్టనున్న పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు స్పష్టం చేశారు తనకు జొన్నవాడ శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షి తయివర్ల ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా రెండుసార్లు పనిచేసిన అనుభవం ఉందన్నారు శ్రీ కనకదుర్గమ్మ ఆలయం బుచ్చిరెడ్డిపాలెం లో ఎక్కడ లేకపోవడం వలన ఈ ఆలయ అభివృద్ధికి పలువురు దాతలను ఇప్పటికే సంప్రదించి వారి ద్వారా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ఈనెల 24న జరగనున్న నూతన ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హైదరాబాదుకు చెందిన పలువురు దాతలు హాజరవుతారని తెలిపారు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండలి అధ్యక్షులు కత్తుల చంగల్ రాయుడు మాట్లాడుతూ ఈ ఆలయం తమ కుటుంబ పాలనలో ఉండేదని అన్ని వర్గాల వారు కమిటీ లో ఉంటే ఆలయ అభివృద్ధి జరుగుతుందన్న ఉద్దేశంతో ట్రస్ట్ బోర్డులో అన్ని వర్గాల వారికి అవకాశం ఇచ్చినట్లు ఆయన తెలిపారు ట్రస్ట్ బోర్డు కార్యదర్శిగా ప్రమాణం సేకారం చేయనున్న గజం ప్రసాద్ మాట్లాడుతూ ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు

# నాయుడుపేటలో నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీ,

## పట్టపగలే దోపిడీకి పాల్పడ్డ దుండగులు,
## వాటర్ ప్యాకెట్లు లేవంటే చాక్లెట్ అన్న ఇవ్వు అమ్మ అంటూ దోపిడీకి పాల్పడ్డ దుండగులు



నాయుడుపేట, పెన్ పవర్,ఏప్రిల్ 9 తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం శ్రీరామ్ నగర్ లో దొంగలు హల్చల్ చేశారు. పట్ట పగలు మహిళ గిరిజమ్మ మెడలో నాలుగు సవర్ల బంగారు సరుడు చోరీ చేశారు. వివరాలు లోకి వెళితే... నాయుడుపేట పట్టణం శ్రీరామ నగర్ కాలనీకి చెందిన గిరిజమ్మ తన ఇంటి ముందు చిన్న బొంకు నిర్వహిస్తుంది. రోజులాగే ఈ రోజు బంకు తీసి ఇంటి ముందు కూర్చొని ఉండగా గుర్తు తెలియని గుండగులు మోటార్ సైకిల్లో అక్కడికి చేరుకొని వాటర్ ప్యాకెట్లు కావాలంటూ గిరిజమ్మ ను అడిగారు,మేము వాటర్ ప్యాకెట్లు అమ్మడం లేదంటూ బదులు ఇవ్వడంతో కనీసం చాక్లెట్లు ఇవ్వమని,గిరిజమ్మ చాక్లెట్ ఇస్తుండగా అగాంతకుడు శరవేగంతో మెడలోని నాలుగు సవర్ల బంగారు సరుడు అపహరించి మోటార్ సైకిల్ పై పరారయ్యారు. గిరిజమ్మ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పట్టపగలు బంగారు నగచోరీ జరగడంతో స్థానికులు భయభ్రాంతులకు గురి అయ్యారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన రైతులు



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఏప్రిల్ 9. బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని వెనుబల్లి గ్రామం వద్ద ఉన్న శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్లు యజమాని స్థానిక రైతులకు చెల్లించాల్సిన డబ్బును గత ఏడు సంవత్సరాల నుంచి ఇవ్వకుండా మొండికేశారు ఈ నేపథ్యంలో పెనుబల్లి రైతులు రైస్ మిల్లు వద్ద ధర్నాలు సైతం చేశారు దేశాల్లో రైతులు కోడూరు కమలాకర్ రెడ్డి ద్వారా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి చెప్పడంతో ఎమ్మెల్యే జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ద్వారా మిల్లు యజమాని పై ఒత్తిడి తెచ్చి రైతుల బకాయిలను చెల్లించే విధంగా ఏర్పాటు చేశారు అందులో భాగంగా గురువారం నాడు రైతుల ఖాతాల్లో వారికి రావాల్సిన సుమారు 80 లక్షల పైగా నగదును జమ చేశారు దీంతో రైతులు స్థానికంగా ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ తమకు న్యాయం జరిగేలా చూసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బెజవాడ జగదీష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కె వి శేషయ్య స్థానిక నాయకుడు మహేంద్ర ఇంకా పలువురు పాల్గొన్నారు

# పవర్ ఫుల్ ఉమెన్ నుంచి జైలు గోడలవరకు... కళింగిరి శాంతి ప్రస్థానం

**కాకినాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:**
దేవాదాయ శాఖలో అత్యంత వివాదాస్పద అధికారిగా పేరుపొందిన అసిస్టెంట్ కమిషనర్ కళింగరి శాంతి ఉదంతం, అధికార బలం ఉంటే వ్యవస్థలను ఎలా శాసించవచ్చో చెప్పడానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. కేవలం ఆరేళ్ల సర్వీసులో, అందులోనూ రెండేళ్ల సస్పెన్షన్ కాలం పోను, కేవలం నాలుగేళ్లలోనే ఆమె సృష్టించిన ప్రకంపనలు అన్నీ ఇన్నీ కావు. తాజాగా ఏసీబీ దాడుల్లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ అయ్యి, 14 రోజుల రిమాండ్‌కు వెళ్లడంతో ఆమె అప్రతిహత ప్రస్థానానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. 2020లో దేవాదాయ శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా చేరిన కళింగరి శాంతికి, అప్పటి అధికార పార్టీలో కీలక నేతగా ఉన్న విజయసాయి రెడ్డితో పరిచయం ఏర్పడింది. ఆ రాజకీయ అండతో ఆమె అటు ఉద్యోగ పరంగా, ఇటు వ్యక్తిగత జీవితంలోనూ తీవ్ర వివాదాలకు కేంద్రబిందువైంది. భర్త మదన్ మోహన్‌తో విడాకులు తీసుకోకుండానే మరొకరితో సహజీవనం చేయడం, ఒక బిడ్డకు జన్మనివ్వడం వంటి అంశాలు అప్పట్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. ఆ బిడ్డ తండ్రి ఎవరనే విషయంలో భర్త మదన్ మోహన్ చేసిన ఆరోపణలు, విజయసాయి రెడ్డికి డీఎన్ఏ పరీక్షలు చేయాలన్న డిమాండ్లు అప్పట్లో సంచలనం సృష్టించాయి. శాంతి అధికార దర్పం ఏ స్థాయిలో ఉండేదంటే, విశాఖపట్నంలో పనిచేస్తున్న సమయంలో తన పై అధికారి అయిన డెప్యూటీ కమిషనర్ పుష్పవర్ధన్ గదిలోకి చొరబడి ఆయనపై ఇసుక చల్లడం ఆమె బరితెగింపునకు పరాకాష్ట. ఒక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేసినందుకు నిరసనగా ఆమె ఈ చర్యకు పాల్పడటం గమనార్హం. ఈ ఘటన సీసీటీవీలో రికార్డ్ అయినప్పటికీ, విచారణాధికారి తప్పు పట్టినప్పటికీ, ప్రభుత్వం ఆమెపై చర్యలు తీసుకోకుండా, ఫిర్యాదు చేసిన పై అధికారిని బదిలీ చేయడం వ్యవస్థల నిర్వీర్యానికి నిదర్శనం. దీంతో మనస్తాపం చెందిన డెప్యూటీ కమిషనర్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. విశాఖలో పని చేస్తున్న సమయంలో 'ప్రేమ సమాజం' భూములు, ఇతర దేవాదాయ భూముల లీజుల వ్యవహారంలో ఆమెపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. 2024 జూన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆమెను సస్పెండ్ చేసినప్పటికీ, రాజకీయ ఒత్తిళ్ల వల్ల ఆమెను డిస్మిస్ చేసే ఫైల్ ముందుకు కదలలేదనే విమర్శలు ఉన్నాయి. కోర్టు ఆదేశాలతో మార్చి చివరి వారంలో తిరిగి పోస్టింగ్ పొందిన శాంతి, పది రోజులు గడవకముందే ఏసీబీ వలలో చిక్కుకుంది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే అభియోగంపై ఏసీబీ ఆమెను అరెస్ట్ చేసి జైలుకు పంపింది. శాంతి ఉదంతం రెండు ముఖ్యమైన పాఠాలను నేర్పుతుంది. రాజకీయ నాయకుల మద్దతు ఉంటే చట్టాన్ని, నిబంధనలను అతిక్రమించవచ్చనే ధీమా అధికారులను ఎంతటి పతనానికి తీసుకెళ్తుందో శాంతి జీవితం ఒక హెచ్చరిక. ఒక జూనియర్ అధికారి ఇంతగా రెచ్చిపోతున్నా.. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం ఆమె విషయంలో నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యాయి. కోర్టు ఆదేశాలు ఇచ్చే వరకు లేదా ఏసీబీ దాడులు జరిగే వరకు వేచి చూడటం వ్యవస్థల బలహీనతను సూచిస్తుంది. మొత్తానికి, దేవాదాయ శాఖలో పవర్ ఫుల్ వుమెన్ గా చలామణీ అయిన కళింగరి శాంతి ప్రస్థానం ప్రస్తుతం జైలు ఊచల వెనక్కి చేరింది. అధికార గర్వం, అవినీతి వెరసి ఒక అధికారి జీవితాన్ని ఎలా అగాధంలోకి నెట్టేస్తాయో చెప్పడానికి ఈ స్టోరీ ఒక సాక్ష్యం.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వైసీపీకి ముందున్న సవాళ్లు..వ్యూహాలే కీలకం..

**ఒంగోలు, ఏప్రిల్ 9,పెన్ పవర్:** గత ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటుస్థానం నుంచి పోటీ చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఓటమి పాలవడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఆయనకు ఆ ప్రాంతంతో ప్రత్యక్ష అనుబంధం లేకపోయినా, పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ పోటీకి దిగారు. చిత్తూరు జిల్లా ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన ఆయనను ఒంగోలు ప్రజలు పూర్తిగా అంగీకరించలేకపోయారని విశ్లేషణలు సూచిస్తున్నాయి. స్థానికంగా బలమైన ఓటు బ్యాంక్ ఉన్నప్పటికీ, అది విజయం సాధించేందుకు సరిపోలేదు. ఇదే సమయంలో వైసీపీ నుంచి టీడీపీలోకి మారిన మాగుంట శ్రీనివాసులు రెడ్డి విజయం సాధించడం కీలక అంశంగా మారింది. ఆయనకు స్థానిక పరిచయం, ప్రజలతో అనుబంధం ఉండటం కూడా విజయానికి కారణమయ్యాయి. ఎన్నికల్లో కేవలం సామాజిక వర్గాల లెక్కలు సరిపోవు, ప్రజల మనస్తత్వం కూడా అర్థం చేసుకోవాలి అన్న విషయం ఇక్కడ స్పష్టమైంది. ఇలాంటి పరిస్థితులు మరికొన్ని చోట్ల కూడా కనిపించాయి. నెల్లూరు సిటీ నుంచి గుంటూరు జిల్లా నరసరావుపేట కు అనిల్ కుమార్ ను పంపించడం కూడా అప్పట్లో చర్చనీయాంశమైంది. స్థానిక పరిస్థితులను పరిగణలోకి తీసుకోకుండా తీసుకున్న ఈ తరహా నిర్ణయాలు పార్టీకి ప్రతికూలంగా మారాయని కొందరు భావిస్తున్నారు. నాయకుల వ్యక్తిగత ఇమేజ్‌పై మాత్రమే ఆధారపడటం సరిపోదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కులరాజకీయాలు....పెరుగుతున్న ఒత్తిడి

**నెల్లూరు, ఏప్రిల్ 9, పెన్ పవర్:** రాష్ట్ర రాజకీయాల్లో సామాజిక వర్గాల ప్రభావం రోజు రోజుకు పెరుగుతోంది. ఒకప్పుడు పార్టీల అంతర్గత వ్యవహారాలుగా ఉన్న కుల ఆధారిత నిర్ణయాలు ఇప్పుడు బహిరంగ చర్చలకు వస్తున్నాయి. ప్రజలు కూడా తమ వర్గాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు, ఏ మేరకు అవకాశాలు కల్పిస్తున్నారు అనే విషయాలను నేరుగా ప్రశ్నించే స్థాయికి వచ్చారు. ఇది రాజకీయ వ్యవస్థలో ఒక పెద్ద మార్పుగా భావించవచ్చు. ఇప్పటి వరకు రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులో సామాజిక సమీకరణాలను పరిగణలోకి తీసుకున్నప్పటికీ, అది ఎక్కువగా పార్టీ లోపలే పరిమితమయ్యేది. సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి కొన్ని వర్గాలకు ఎక్కువ అవకాశాలు, మరికొన్ని వర్గాలకు తక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతూ వచ్చేది. అయితే, ఈ అసమానతలను చాలా వర్గాలు సహజంగా అంగీకరించేవి. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోయ సమాజం పెద్ద సంఖ్యలో ఉంది. ఈ వర్గం చాలా కాలంగా ఎస్టీ హోదా కోసం డిమాండ్ చేస్తోంది. అదే విధంగా చిత్తూరు జిల్లాలో రెల్లి సమాజం గణనీయంగా ఉంది. వీరు వ్యవసాయం, సంప్రదాయ వృత్తులతో జీవనం సాగిస్తూ ఉన్నప్పటికీ, రాజకీయంగా తగిన గుర్తింపు లేదని భావిస్తున్నారు. ఇక ఉమ్మడి కృష్ణా జిల్లా లో వైశ్య వర్గం కూడా ఇప్పుడు రాజకీయంగా చైతన్యం పొందుతోంది. తమకు తగిన ప్రాతినిధ్యం లేదని భావిస్తూ వారు కూడా తమ డిమాండ్లను బలంగా వినిపిస్తున్నారు. తూర్పు గోదావరి,పశ్చిమ గోదావరి జిల్లాల్లో కేవలం కాపు వర్గం మాత్రమే కాకుండా, ఇతర సామాజిక వర్గాలు కూడా గణనీయంగా ఉన్నాయనే విషయం స్పష్టంగా కనిపిస్తోంది. ఇలా ప్రతి జిల్లాలోనూ కొన్ని వర్గాలు తమకు సరైన అవకాశాలు లభించడం లేదని భావిస్తున్నాయి. ఇప్పటి వరకు నియోజకవర్గాల సంఖ్య పరిమితంగా ఉండటం, పోటీ తీవ్రంగా ఉండటంతో ఈ అసంతృప్తి అంతగా బయటకు రాలేదు. కానీ పరిస్థితులు మారుతున్నాయి. త్వరలో జరిగే నియోజకవర్గాల పునర్విభజన కారణంగా సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. దీంతో ప్రతి వర్గం తమకు ఎక్కువ ప్రాధాన్యం కావాలని కోరుతోంది. ముఖ్యంగా మండలాలు, పట్టణ స్థాయిలో నాయకత్వం వహిస్తున్న సామాజిక వర్గాల నేతలు ఈ డిమాండ్లను ముందుకు తెస్తున్నారు. ఇది క్రమంగా రాష్ట్ర స్థాయిలో పెద్ద చర్చగా మారుతోంది. అన్ని రాజకీయ పార్టీలపై ఈ ఒత్తిడి పెరుగుతోంది. ప్రతి వర్గాన్ని సంతృప్తి పరచాల్సిన అవసరం ఏర్పడుతోంది. ఈ పరిస్థితుల్లో టికెట్ల కేటాయింపు ప్రక్రియ పార్టీలకు పెద్ద సవాల్‌గా మారే అవకాశం ఉంది. సమతుల్యత పాటించకపోతే అసంతృప్తి పెరిగే ప్రమాదం ఉంది. అందుకే ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక నిజంగా కత్తిమీద సాములా మారుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కర్నూలులోనే మూడు ప్రధానా కార్యాలయాలు

కర్నూలు, ఏప్రిల్ 9, పెన్ పవర్: కర్నూలులోని రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ అమరావతికి తరలించాలని దాఖలైన పిల్‌ను హైకోర్టు కొట్టేసింది. వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతిలో కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కోర్టుకు లాయర్ తెలిపారు. మరోవైపు లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను కూడా కర్నూలులోనే కొనసాగిస్తామని ప్రభుత్వం తెలిపింది. 2021లో కార్యాలయాల తరలింపు పిల్‌లు దాఖలయ్యాయి. తాజాగా ప్రభుత్వ క్లారిటీ ఇవ్వడంతో ఈ మూడు ముఖ్యమైన కార్యాలయాలు కర్నూలులోనే కొనసాగనున్నాయి. కర్నూలులోనే వక్ఫ్ ట్రైబ్యునల్, లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ) కార్యాలయాలు కొనసాగుతాయని ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఏపీ హైకోర్టులో రాష్ట్ర వక్ఫ్ ట్రైబ్యునల్ తరలింపుపై పిల్ దాఖలైంది.. కర్నూలలో ఉన్న వక్ఫ్ ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించేలా ఆదేశాలు ఇవ్వాలని 2021లో సామాజిక కార్యకర్త మహ్మద్ ఫరూఖ్ షిబ్లి హైకోర్టును కోరారు. ట్రైబ్యునల్ మినహా వక్ఫ్‌బోర్డు, తదితర మైనారిటీ సంస్థలన్నీ విజయవాడలో ఉన్నాయని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారుపరిపాలనా సౌలభ్యం కోసం ట్రైబ్యునల్‌ను అమరావతికి తరలించాలని పిటిషనర్ తరఫు లాయర్ కోరారు. వక్ఫ్ సంస్థలు, ఆస్తులు, వివాదాలకు సంబంధించిన ఎక్కువ కేసులు కర్నూలుతో పాటుగా చుట్టుపక్కల జిల్లాల్లో ఉన్నాయని ప్రభుత్వం తరఫున లాయర్ వాదించారు. హైకోర్టు కూడా వక్ఫ్ ట్రైబ్యునల్ కర్నూలులో ఉండటంలో న్యాయం ఉందని అభిప్రాయపడింది.. ఈ మేరకు షిబ్లీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం కొట్టేసింది. అంతేకాదు కర్నూలు నుంచి అమరావతికి హెచ్‌ఆర్సీ, లోకాయుక్తలను తరలించాలని 2021లో హైకోర్టులో పిల్‌లు దాఖలయ్యాయి. ఈ క్రమంలో తాజాగా కర్నూలులో ఉన్న మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ), లోకాయుక్త అంశంపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు కార్యాలయాలను కర్నూలులోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తరఫున లాయర్ కోర్టుకు తెలిపారు. మానవ హక్కుల కమిషన్ (హెచ్‌ఆర్సీ)లో ఏపీ, తెలంగాణ మధ్య సిబ్బంది విషయమై విభజన జరగాల్సి ఉందన్నారు. ఇటు లోకాయుక్తను కూడా త్వరలో నియమిస్తామని తెలిపారు. ప్రభుత్వ తరఫు లాయర్ కోర్టుకు తెలిపిన వివరాలను పరిగణనలోకి తీసుకుని విచారణను వాయిదా వేసింది. గత ప్రభుత్వ హయాంలో లోకాయుక్త, హెచ్‌ఆర్సీ కార్యాలయాలను కర్నూలుకు తరలించారు. అయితే ఈ రెండు కార్యాలయాలను అమరావతికి తరలించాలని హైకోర్టులో ప్రజాప్రయోజన వాజ్యాలు దాఖలయ్యాయి.. వాటిపై హైకోర్టు విచారణ చేస్తోంది. అంతేకాదు కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అంశం కూడా తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే.

# అమరావతిలో మినీ ఢిల్లీ

**విజయవాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రభుత్వం భారీ ప్రణాళికను సిద్ధం చేసింది. దీని కోసం రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేది తుది దశకు చేరుకుంది. ఢిల్లీలోని సెంట్రల్ వెస్టా తరహాలో, సుమారు 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఈ అత్యాధునిక సచివాలయ సముదాయాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సుమారు 50కి పైగా కేంద్ర ప్రభుత్వ విభాగాలు, అనుబంధ సంస్థలు ఈ నూతన భవనంలోకి మారనున్నాయి. ఈ ప్రాజెక్టును కేవలం కార్యాలయ భవనంగానే కాకుండా, పర్యావరణ హితమైన గ్రీన్ బిల్డింగ్ ప్రమాణాలతో నిర్మించనున్నారు. ఐకానిక్ డిజైన్‌తో కూడిన ఈ భవన సముదాయంలో సెంట్రలైజ్డ్ ఎయిర్ కండిషనింగ్, అత్యాధునిక ఐటీ మౌలిక సదుపాయాలు, కాన్ఫరెన్స్ హాల్స్ , విశాలమైన పార్కింగ్ సౌకర్యాలు ఉండనున్నాయి. సుమారు 10 నుంచి 12 అంతస్తుల ఎత్తుతో నిర్మించనున్న ఈ భవనం, అమరావతి నగరానికే ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. దీని ద్వారా పాలనలో వేగం పెరగడంతో పాటు, ప్రజలకు అన్ని కేంద్ర సేవలు ఒకే చోట లభించే వెసులుబాటు కలుగుతుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలను కేంద్ర ప్రజా పనుల శాఖ పర్యవేక్షించనుంది. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఈ సముదాయం నిర్మాణానికి సుమారు రూ. మూడు వేల కోట్ల వరకు వ్యయం కావచ్చని భావిస్తున్నారు. రాజధాని ప్రాంతంలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూములను దీని కోసం



వినియోగించుకోనున్నారు. కేంద్ర కేబినెట్ నుంచి తుది ఆమోదం లభించిన వెంటనే టెండర్ల ప్రక్రియను ప్రారంభించి, రాబోయే రెండేళ్లలోపు నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్ర సచివాలయ నిర్మాణం వల్ల అమరావతి ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకోనున్నాయి. వేలాది మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒకే ప్రాంతానికి రావడం వల్ల స్థిరాస్తి రంగానికి ఊతం లభించడమే కాకుండా, స్థానికంగా సేవా రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అమరావతిని కేవలం ఒక పరిపాలనా కేంద్రంగానే కాకుండా, జాతీయ స్థాయిలో ఒక కీలకమైన నగరంగా తీర్చిదిద్దడంలో ఈ ప్రాజెక్టు మైలురాయిగా నిలవనుంది.

**ప్రాజెక్టు అంచనా వ్యయం:**
సెంట్రల్ సెక్రటేరియట్: రూ. 1,299.08 కోట్లు.
ఉద్యోగుల నివాస సముదాయాలు: రూ. 1,234.91 కోట్లు.

**నిర్మాణ విస్తీర్ణం:**
ఈ భారీ ప్రాజెక్టు కోసం ఏపీ సీఆర్‌డీఏ ఇప్పటికే 22.53 ఎకరాల భూమిని కేటాయించింది. ఇందులో 5.53 ఎకరాల్లో సచివాలయ భవనం, మిగిలిన 17 ఎకరాల్లో కేంద్ర ఉద్యోగుల కోసం బహుళ అంతస్తుల నివాస భవనాలను నిర్మించనున్నారు. కేంద్ర గృహ నిర్మాణ శాఖ పంపిన ఈ ప్రతిపాదనలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే ఆమోదం తెలిపారు.

**ప్రముఖుల చొరవ:**
ఈ ప్రాజెక్టు త్వరగా పట్టాలెక్కేలా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నిరంతరం అధికారులతో సంప్రదింపులు జరుపుతూ పర్యవేక్షించారు. మరోవైపు, ఇదే ప్రాంతంలో మరో 10 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి కన్వెన్షన్ సెంటర్ నిర్మిస్తామని హుడ్కో వెల్లడించింది. దీనివల్ల అమరావతిలో జాతీయ, అంతర్జాతీయ సదస్సుల నిర్వహణకు మార్గం సుగమం కానుంది.

# మామిడి రైతులపై యుద్ధ ప్రభావం



**విజయవాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:**
భారత్‌లో మామిడి సీజన్ ప్రారంభమైందంటే ఎగుమతిదారులలో ఎంతో ఉత్సాహం కనిపిస్తుంది. కానీ, 2026 ఏప్రిల్ నెలలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధం కారణంగా భారతీయ మామిడి ఎగుమతులు ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. మేలైన రకాలపై ఆల్ఫాన్సో, కేసర్, మన తెలుగు రాష్ట్రాల్లోప్రసిద్ధి చెందిన బంగినపల్లి వంటి రకాల ఎగుమతులకు ఈ యుద్ధం పెద్ద అడ్డంకిగా మారింది. రెండు నెలలుగా కొనసాగుతున్న యుద్ధం కారణంగా హర్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించింది. దీనికి తోడు ఎర్ర సముద్రంలో నెలకొన్న అలజడుల వల్ల ప్రధాన షిప్పింగ్ లైన్లు తమ నౌకలను కేప్ ఆఫ్ గుడ్ హోప్ మీదుగా మళ్లించాల్సి వస్తోంది. ఈ మార్పు వల్ల ప్రయాణం కాలం విపరీతంగా పెరగడమే కాకుండా ఓడరేవుల్లో రద్దీ పెరిగి కంటైనర్లు సకాలంలో తిరిగి రావడం లేదు. మామిడి వంటి త్వరగా పాడైపోయే పండ్ల రవాణాకు రీఫర్ అని పిలిచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్లు అత్యవసరం. ఈ కంటైనర్లలో ఉష్ణోగ్రతను కచ్చితంగా 11 నుంచి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉంచాలి. భారత్ సొంతంగా ఈ రీఫర్ కంటైనర్లను తయారుచేయదు. మనం పూర్తిగా అంతర్జాతీయ షిప్పింగ్ లైన్లపైనే ఆధాపడుతున్నాం. యుద్ధం కారణంగా ఈ కంటైనర్ల రాకపోకలు మందగించడంతో ప్రస్తుతం మార్కెట్‌లో వీటి కొరత తీవ్రంగా ఉంది. యుద్ధం కారణంగా రవాణా రంగంపై పడిన ఆర్థిక భారం సామాన్యులను దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. గల్ఫ్ దేశాలకు వెళ్లే సముద్ర రవాణా ఛార్జీలు కొన్ని మార్గాల్లో ఏకంగా 8 రెట్లు పెరిగాయి. యుద్ధం ఉన్న ప్రాంతాల గుండా ప్రయాణించే నౌకలపై బీమా ఛార్జీలు, అదనపు పన్నులు భారీగా పెరిగాయి. కేవలం మార్చి నెలలోనే రీఫర్ కంటైనర్ల ఛార్జీలు వెయ్యి డాలర్లు వరకు పెరిగాయి. కొన్ని మార్గాల్లో సుమారు నాలుగువేల డాలర్ల వరకు అదనపు పన్నులు విధిస్తున్నారు. ఇది సాధారణ రవాణా ఖర్చు కంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ప్రపంచ మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రమగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా పండే మామిడిలో 44 శాతం అంటే సుమారు 20.68 మిలియన్ టన్నులు భారత్ నుంచే వస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ 56.5 మిలియన్ డాలర్ల విలువైన 29,938 టన్నుల తాజా మామిడి ఎగుమతి చేసింది. మన ఎగుమతుల్లో 40 శాతం నుంచి 45 శాతం వాటా గల్ఫ్ దేశాలదే. ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉండే పీక్ సీజన్‌లో ఎగుమతిదారులకు ఇప్పటికే భారీ ఆర్డర్లు ఉన్నాయి. మామిడి పండు కోసిన తర్వాత కేవలం 28 రోజులు మాత్రమే నిల్వ ఉంటుంది. సముద్ర మార్గంలో ప్రయాణ కాలం పెరగడం వల్ల పండ్లు గమ్యస్థానానికి చేరే లోపే పాడైపోయే ప్రమాదం ఉంది. దీని వల్ల ఎగుమతిదారులు విమాన రవాణాను ఎంచుకోవాల్సి వస్తోంది. సముద్ర రవాణా ఖర్చు కేజీకి 50 నుంచి 80 రూపాయలు. విమాన రవాణా ఖర్చు కేజీకి 240 రూపాయల నుంచి 300 రూపాయలు. విమాన రవాణా దాదాపు ఐదు నుంచి ఆరు రెట్లు ఖరీదైనదిగా కావడంతో ఎగుమతిదారుల లాభాలు తగ్గిపోతున్నాయ. ఈ సంక్షోభం కేవలం ఎగుమతిదారులకే పరిమితం కాలేదు. మహా రాష్ట్ర ఆంధ్రప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లోని రైతులకు కూడా ఇది పెద్ద దెబ్బ. ఎగుమతులు నిలిచిపోతే, ఆ నిల్వలన్నీ స్థానిక మార్కెట్‌కు మళ్లుతాయి. దీని వల్ల దేశీయంగా మామిడి ధరలు భారీగా పడిపోయి రైతులకు కనీస పెట్టుబడి పోటీని ఎదుర్కోవడంలో కూడా భారత్ వెనుకబడే అవకాశం ఉంది. ఈ సమస్య కేవలం మామిడికే పరిమితం కాలేదు. అరటి, ద్రాక్ష, ఉల్లిపాయలు, సీ ఫుడ్ వంటి త్వరగా పాడైపోయే వస్తువులపై కూడా ఈ ప్రభావం పడింది. ముంబైలోని జేఎన్పీటీ ఓడరేవులో వందలాది కంటైనర్లు నిలిచిపోయాయి.

## ఆ ఒక్క నిర్ణయంతో గుజరాత్ జట్టులో గొడవ..
# శుభ్‌మన్ గిల్‌ను తిట్టిన ఆశిష్ నెహ్రా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో జరిగిన ఉత్కంఠభరిత పోరులో గుజరాత్ టైటాన్స్ జట్టు ఒక్క పరుగుతో ఢిల్లీ క్యాపిటల్స్ టీమ్ పై విజయం సాధించింది. చివరి బంతి వరకు ఉత్కంఠగా కొనసాగిన ఈ మ్యాచ్ అభిమానులను బాగా అలరించింది. కాగా ఈ మ్యాచ్‌లో గుజరాత్ జట్టు ప్రధాన కోచ్ ఆశిష్ నెహ్రా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జట్టు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేసిన ఒక తప్పిదంపై ఆయన తీవ్రంగా మండిపడ్డిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారింది. రెండో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో జరిగిన ఓవర్ త్రో ఘటన మ్యాచ్‌ను మలుపుతిప్పేలా కనిపించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వికెట్‌కీపర్ జోష్ బట్లర్ వైపుకి నేరుగా బంతిని విసిరగా, అది స్టంప్స్‌ను తాకి బౌండరీకి వెళ్లిపోయింది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు అదనంగా నాలుగు పరుగులు లభించాయి. ఆ సమయంలో క్రీజ్‌లో కేఎల్ రాహుల్, ట్రిస్టన్ స్టబ్స్ ఉన్నారు. ఈ ఘటనపై కోచ్ నెహ్రా డగౌట్ లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అయితే బ్యాటింగ్‌లో గిల్ అద్భుతంగా ఆడాడు. 45 బంతుల్లో 70 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఇన్నింగ్స్‌లో 5 సిక్సర్లు, 4 ఫోర్లు ఉన్నాయి. అలాగే జోస్ బట్లర్ హాఫ్ సెంచరీతో మెరిశాడు. వాషింగ్టన్ సుందర్ కూడా తన తొలి అర్ధశతకాన్ని నమోదు చేశాడు.

కాగా రెండో ఇన్నింగ్స్‌లో గుజరాత్ టైటాన్స్ విజయంలో మిస్టర్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కీలక పాత్ర పోషించాడు. నాలుగు ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి కీలక బ్యాటర్లు నితీశ్ రాణా, సమీర్ రిజ్వి, అక్షర్ పటేల్ వికెట్లు తీసి మ్యాచ్‌ను గుజరాత్ వైపు మళ్లించాడు. ఈ మ్యాచ్‌లో లాస్ట్ బాల్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన పోరులో గుజరాత్ జట్టు చివరికి ఒక్క పరుగుతో విజయం సాధించింది.

# సినిమాల్లోకి హిట్ మ్యాన్.. రోహిత్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీతో సరికొత్త చర్చ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ క్రికెటర్, మాజీ కెప్టెన్ హిట్ మ్యాన్ రోహిత్ శర్మ సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ , ముంబై ఇండియన్స్ లోగోలతో ఉన్న ఒక స్క్రిప్ట్ ఫోటోను షేర్ చేస్తూ అభిమానులకు పెద్ద సర్‌ప్రైజ్ ఇచ్చాడు.




**ఏమిటా 'డ్రాఫ్ట్ #45':**
రోహిత్ శర్మ షేర్ చేసిన ఫోటోలో 'ఐత్ఖుట్ ఎ45' అని రాసి ఉన్న ఒక స్క్రిప్ట్ కనపడుతుంది. దాంతో ఈరో తేదీ (ఏప్రిల్ 9, 2026) ఉండటంతో పాటు టైటిల్ చివరలో 'జష్త్రుఎజూఅశీఅ' అనే పదం క్లియర్ గా కనిపిస్తోంది. ఇది హిట్ మ్యాన్ జీవిత చరిత్ర (దీఱశీజూఱఙ) కావొచ్చని లేదా ముంబై ఇండియన్స్ జట్టు సాధించిన విజయాలపై తీస్తున్న డాక్యుమెంటరీ అయ్యే ఛాన్స్ ఉందని సోషల్ మీడియాలో ఫ్యాన్స్ తెగ చర్చించుకుంటున్నారు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

**ఐపీఎల్ లో రోహిత్ దూకుడు:**
ఒకవైపు సినిమాల వార్తలు వినిపిస్తున్నప్పటికీ, రోహిత్ శర్మ మాత్రం ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున బిజీగా ఉన్నాడు. ఈ సీజన్ మొదటి మ్యాచ్‌లో కోల్‌కతాపై రోహిత్ 78 పరుగులు చేసి అదరగొట్టాడు. ఆ తర్వాత ఢిల్లీపై 35 పరుగులు చేసినప్పటికీ, రాజస్థాన్‌తో జరిగిన వర్షం ప్రభావిత మ్యాచ్‌లో కేవలం 5 పరుగులకే అవుట్ అయ్యాడు. ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రోహిత్ 118 పరుగులు చేసి, అత్యధిక పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్ల జాబితాలో కొనసాగుతున్నాడు.

**ముంబై ఇండియన్స్ ప్రస్తుత పరిస్థితి:**
ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో 8వ స్థానంలో కొనసాగుతుంది. మొదటి మ్యాచ్ గెలిచినప్పటికీ, ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. టీమ్ మళ్ళీ విజయాల బాట పట్టాలంటే రోహిత్ శర్మ తన పాత ఫామ్‌ను అందుకోవాలని క్రికెట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇక మైదానంలో బౌలర్లను భయపెట్టే రోహిత్, ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ ద్వారా వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో అనేది వేచి చూడాలి. ఈ 'ఛాంపియన్' ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే బయటకు వచ్చే అవకాశం ఉంది.

# ఉత్కంఠ పోరులో లక్నో ఘన విజయం.. హోంగ్రౌండ్‌లో మళ్లీ ఓడిన కేకేఆర్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ లో భాగంగా ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 3 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్ ఘన విజయం సాధించింది. కాగా టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన కేకేఆర్ జట్టుకి ఆశించిన ఆరంభం లభించలేదు.. 15 పరుగుల వద్ద ఓపెననర్ ఫిన్ అలెన్ (9) ఔట్ అయ్యాడు. అనంతరం రహానే-- రఘువంశీ నెలకొల్పిన 84 పరుగుల అద్భుతమైన భాగస్వామ్యాన్నికి బ్రేక్ పడింది. 99 పరుగుల వద్ద రహానే (41) డగౌట్ కి వెళ్లగా, ఆ తర్వాత రఘువంశీ (45), రింకు సింగ్ (4) వరుసగా పెవిలియన్ కి క్యూ కట్టారు. కానీ చివర్లో రోవ్‌మన్ పావెల్ (39), కామెరూన్ గ్రీన్ మరో 50 పరుగుల భాగస్వామ్యాన్ని జోడించడంతో 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 181 182 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆటగాడు ఆయూష్ బదోనీ, ముకుల్ చౌదరీ అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. అంతకుముందు, లక్నో ఓపెనర్లు ఐడెన్ మార్క్రమ్-- మిచెల్ మార్ష్ జోడి మంచి ఆరంభాన్ని అందించారు. వీరిద్దరి మధ్య నెలకొన్న 41 పరుగుల పార్ట్నర్ షిప్ ని వైభవ్ ఆరోరా బ్రేక్ చేశాడు. మార్ష్ (15)కి సంధించిన ఓ సూపర్బ్ బంతిని ఆడే క్రమంలో కీపర్ రఘువంశీకి క్యాచ్ ఇచ్చి పెవిలియన్ కి వెళ్లిపోయాడు. ఆ తర్వాత కాసేపటికే మార్క్రమ్ (22) బ్యాటింగ్ లో స్పీడ్ పెంచే క్రమంలో వైభవ్ ఆరోరా బౌలింగ్ లో భారీ షాట్ ఆడగా ఆది నేరుగా బౌండరీ లైన్ వద్ద ఉన్న రోవ్‌మన్ పావెల్ చేతిలో పడటంతో అతడు క్రీజు నుంచి వెనుదిరిగాడు. ఇక మైదానంలోకి వచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్ మరోసారి విఫలమయ్యారు. కేవలం 10 పరుగులు మాత్రమే చేసి కామెరూన్ గ్రీన్ బౌలింగ్ లో పంత్ డగౌట్ కి వెళ్లిపోయాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన నికోలస్ పూరన్ మరోసారి తీవ్ర నిరాశ పరిచాడు. కేవలం 13 పరుగులు చేసి కార్తిక్ త్యాగి బౌలింగ్ లో రమణ్ దీప్ సింగ్ కి క్యాచి ఇచ్చి పూరన్ పెవిలియన్ కి వెళ్లిపోయాడు. ఆ తర్వాత వచ్చిన అబ్దుల్ సమద్ (2) సైతం పెద్దగా రాణించలేదు.. అనుకూల్ రాయ్ వేసిన ఓ కిరాక్ బంతికి క్లిన్ బౌల్డ్ అయ్యాడు.


వరుసగా వికెట్లు పడుతున్నప్పటికీ ఆయూష్ బదోనీ ( 34 బంతుల్లో 7 ఫోర్లు 2 సిక్సులతో 54 పరుగులు) మాత్రం హాఫ్ సెంచరీ చేసి జట్టుని గెలుపు దిశగా నడిపిస్తున్న క్రమంలో అనుకూల్ రాయ్ బౌలింగ్ లో రింకు సింగ్ కి క్యాచ్ ఇచ్చి మైదానం వీడాడు. ఆ తర్వాత బ్యాటింగ్ కి వచ్చిన మహ్మద్ షమీ (1)ని సునీల్ నరైన్ ఔట్ చేశాడు. చివర్లో బ్యాటింగ్ కి వచ్చిన ముకుల్ చౌదరి చెలరేగిపోయాడు. కేవలం 27 బంతుల్లోనే సూపర్బ్ (54 నాటౌట్) అర్ధ శతకం బాదేశాడు. ముకుల్ ఇన్సింగ్స్ లో ఏకంగా 7 సిక్సులు 2 ఫోర్లు ఉన్నాయి. ముకుల్ బ్యాటింగ్ దెబ్బకి కేకేఆర్ చిత్తుగా ఓడిపోయింది. కేకేఆర్ బౌలర్లలో వైభవ్ అరోరా, అనుకూల్ రాయ్ చెరో రెండు వికెట్లు తీసుకోగా, సునీల్ నరైన్, కార్తీక్ త్యాగి, కామెరాన్ గ్రీన్ తలో వికెట్ పడగొట్టారు.

# ఎల్లో డ్రెస్‌లో కృతి శెట్టి.. కిర్రాక్ లుక్ వైరల్!

తెలుగు సినీ ప్రేక్షకులకు 'బేబమ్మ'గా బాగా దగ్గరైన కృతి శెట్టి, తనదైన నటనతోనూ, అందంతోనూ తక్కువ కాలంలోనే గుర్తింపు తెచ్చుకుంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటూ తన లేటెస్ట్ ఫోటోలను అభిమానులతో పంచుకునే కృతి, ప్రతీసారి తన డ్రెస్సింగ్ స్టైల్‌తో ఆకట్టుకుంటూనే ఉంటుంది. లేటెస్ట్ గా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.



క్లాస్ మాస్ ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా ఆమె ఈ ఫోటోషూట్‌లో మెరిసింది. ఈ లాంగ్ పసుపు గౌన్ ఆమెకు చాలా స్టైలిష్ లుక్‌ను ఇచ్చింది. స్లీవ్‌లెస్ టాప్‌తో కూడిన ఈ డ్రెస్ డిజైన్ ఆమె గ్లామర్‌ను మరింత ఎలివేట్ చేసింది. ముఖ్యంగా డ్రెస్‌కు ఉన్న కట్ ఆమె లుక్‌కు ఒక మోడ్రన్ టచ్ ఇచ్చింది. ఎక్కడా అతిగా అనిపించకుండా, చాలా హుందాగా కనిపిస్తూనే తనలోని గ్లామర్ యాంగిల్‌ను ఈ ఫోటోల ద్వారా హైలెట్ చేసింది. తన హెయిర్ స్టైల్ మినిమమ్ మేకప్‌తో ఆమె సహజ సిద్ధమైన అందాన్ని ప్రదర్శించింది. ఈ ఫోటోలలో కృతి ఇచ్చిన పోజులు చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నాయి. కిటికీ పక్కన నిలబడి ఆకాశం వైపు చూస్తున్నట్లుగా ఇచ్చిన స్టిల్స్, ఆమెలోని విభిన్నమైన ఎక్స్‌ప్రెషన్స్‌ను తెలియజేస్తున్నాయి. చెవికి పెట్టుకున్న చిన్నపాటి జుమ్కీలు తప్ప మరే ఇతర భారీ ఆభరణాలు వాడకుండా తన డ్రెస్‌నే హైలైట్ చేసింది. వైట్ కలర్ హీల్స్ ఆమె మొత్తం కాస్ట్యూమ్‌కు పర్ఫెక్ట్ కాంబినేషన్‌గా నిలిచాయి.



ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే వేలల్లో లైకులు, కామెంట్లు వచ్చాయి.

ఇక ఉప్పెన సినిమాతో ఆమె అందుకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు. తొలి చిత్రంతోనే వంద కోట్ల వసూళ్లను సాధించిన హీరోయిన్‌గా రికార్డు సృష్టించింది. ఆ తర్వాత 'శ్యామ్ సింగరాయ్', 'బంగార్రాజు' వంటి చిత్రాలతో వరుస విజయాలను అందుకుంది. అయితే, గత కొంతకాలంగా ఆమెకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి విజయాలు దక్కలేదు. అయినప్పటికీ, ఆమె క్రేజ్ మాత్రం తగ్గలేదు. కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళ చిత్రాల్లోనూ అవకాశాలు దక్కించుకుంటూ తన పరిధిని విస్తరించుకుంటోంది. నెక్ట్స్ తమిళంలో ఆమె నటించిన వాెఖ సినిమా రిలీజ్ కానుంది.



ప్రస్తుతం కృతి శెట్టి తన దృష్టిని వైవిధ్యమైన పాత్రలపై పెట్టింది. గ్లామర్ రోల్స్ మాత్రమే కాకుండా, నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను ఎంచుకుంటోంది. కన్నడలో కూడా కొన్ని క్రేజీ ప్రాజెక్టులలో ఆమె భాగమైనట్లు సమాచారం. ఒక హీరోయిన్‌గా నిలదొక్కుకోవడానికి కావలసిన అన్ని అర్హతలు ఉన్న కృతి, ఒక బలమైన సక్సెస్ కోసం ఎదురుచూస్తోంది. సోషల్ మీడియా ద్వారా తన ఫాలోయింగ్‌ను నిలబెట్టుకుంటూనే, తనలోని సరికొత్త లుక్స్‌ను ఎప్పటికప్పుడు పరిచయం చేస్తోంది.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965